# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

ఆదివారం | 31 డిసెంబర్ 2023 | పేజీలు 8


# రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేది టిడిపి, జనసేననే

**- కుప్పంలో జనసేన పార్టీ నేతలతో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు**

**- జనసేన కేడర్‌ను చంద్రబాబుకు పరిచయం చేసిన జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** అంధకారంలో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేది టిడిపి, జనసేనే అన్నారు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు. కుప్పంలో జరిగిన జనసేన నేతల సమావేశంలో చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. అంతకు ముందు ఆయనకు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్టీ రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులతో పాటు నియోజకవర్గ ఇన్ చార్జ్ లు, పాయింట్ ఆఫ్ కాంటాక్ట్స్, మండల అధ్యక్షులను చంద్రబాబుకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత జనసేన., టిడిపి పై ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో రెండు పార్టీల నాయకుడు అన్నదమ్ముల్లా కలిసి మెలసి రాష్ట్రంలో ప్రభుత్వ మార్పుకు అహర్నిశలు శ్రమించాలని పిలుపునిచ్చారు. కుప్పంకు అంతమంది జనసేన నాయకులు రావడం, సమావేశ మందిరం జనసేన కేడర్ తో కిక్కిరిసి పోవడం చూసి ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ను అభినందించారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రాన్ని, ప్రజలను మిగతా 2 లో

### నారాయణ స్వామికి కాకుండా ఎవరికిచ్చిన

# గెలిపించుకుంటాం

**టికెట్టు ఇవ్వద్దంటూ మంత్రి పెద్దిరెడ్డి కి జీడీ నెల్లూరు నియోజకవర్గ నాయకుల ఫిర్యాదు**



**తిరుపతి, మేజర్‌న్యూస్ :** డిప్యూటీ సీఎం, గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నారాయణ స్వామికి, ఆయన కుటుంబ సభ్యులకు వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్యే టికెట్ ఇవ్వవద్దంటూ జీడీ నెల్లూరు నియోజకవర్గానికి చెందిన ఐదు మండలాల పార్టీ నాయకులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తిరుపతిలోని ఆయన స్వగృహంలో కలసి విన్నవించారు. జీడీ నెల్లూరు నియోజకవర్గంలోని పెనుమూరు, కార్వేటి నగరం, వెదురుకుప్పం ఇతర మండలాలకు చెందిన వైయస్సార్సీపి శనివారం సాయంత్రం తిరుపతి ఎంఆర్ పల్లి లోని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిశారు. ఎమ్మెల్యే నారాయణ స్వామి, వారి కుటుంబ సభ్యులకు ఎవరికి టికెట్ ఇచ్చినా ఈసారి ఓడించడం ఖాయమని మంత్రికి తెలియజేశారు. అనంతరం జీడీ నెల్లూరు నియోజకవర్గానికి చెందిన జడ్పిటిసి దొరస్వామి యాదవ్, పెనుమూరు మండల ఎంపీపీ హేమలత సురేష్, పార్టీ సత్యవేడు నియోజకవర్గ పరిశీలకులు దయాసాగర్ రెడ్డి లు మాట్లాడుతూ జీడీ నెల్లూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నారాయణ స్వామి పట్ల ప్రజల్లో 90% వ్యతిరేకత ఉందని, ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై పలు రకాలుగా కేసులు పెట్టిస్తున్నారని ఆవేదన మిగతా 2 లో

# రాష్ట్ర పండుగగా కనకదాసు జయంతి

- 80 శాతం పూర్తి అయిన కురుబ భవనం పూర్తి చేయలేనోడు మూడు రాజధానులు కడతాడా?
- గొర్రెల పెంపకానికి ప్రోత్సాహం బీసీల అభ్యున్నతికి ప్రత్యేక బడ్జెట్
- కుప్పంలో భక్త కనకదాసు విగ్రహావిష్కరణ సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

**కుప్పం, మేజర్ న్యూస్ :** తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత కనకదాసు జయంతిని రాష్ట్ర పండుగలా నిర్వహిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించారు. కుప్పంలో కురుబ భవనానికి 1.7 ఎకరాల స్థలం ఇచ్చి రూ.50 లక్షల కేటాయించానని, 80 శాతం పూర్తి చేసిన భవనాన్ని నాలుగున్నరేళ్లుగా పట్టించుకోకుండా జగన్ పాడుబెట్టారని మండిపడ్డారు. మిగిలి ఉన్న 20 శాతం కురబ భవన నిర్మాణాన్ని చేయలేనోడు మూడు రాజధానులు కడతాడా అని ప్రశ్నించారు. జగన్ మాటలు చూసస్తే కోటలు







### కాణిపాకంలో వైభవంగా

# సంకట హర గణపతి వ్రతం

**- సాయంత్రం భంగారు రథోత్సవం**

**- ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఈవో వెంకటేశు**



**ఐరాల, మేజర్ న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ది వినాయక స్వామి వారి దేవస్థానంలో శనివారం అత్యంత వైభవంగా ఉదయం. 10 నుంచి 11 గంటల వరకు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు రెండు బ్యాచ్‌లుగా స్వామి వారి ఆస్థాన మండపంలో నిర్వహించే సంక టహర గణపతి వ్రతంలో పలువురు భక్తులు పూజలు చేసి ముక్కు బడులు తీర్చు కున్నారని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశులు పేర్కొన్నారు. అలాగే సాయంత్రం 7 నుంచి 8 గంటల వరకు బంగారు రథోత్సవం,వంటి కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని ఈ పూజలు నిర్వహించారని వివరించారు. ఒక్కటికెట్ ధర 350 రూపాయలు ఒక్కటికెట్ కు ఒకరు అనుమతించామనివారు స్పష్టంచేశారు. సంకటహర చతుర్థి



ప్రతి నెల పూర్ణమి తరువాత వచ్చే చవితి రోజున భక్తులు సౌకర్యార్థం సంకట హర గణపతి వ్రతం నిర్వహించడం అనువాయితిగా మారింది. అందులో 1.సంకట అనగా కష్టములు, 2.హర అనగా నసింప చేయునది,3. చతుర్థి అనగా,4 వ తిథి విఘ్నములకు అధిపతి అయిన గణపతికి ప్రీతీకారమైన తిథి కావున పర్వదినాన్ని పురస్కరించుకొని విద్య, ఉద్యోగం, వ్యాపారం, వివాహం, ఆరోగ్యం తదితర విషయాలలో కల్గునటువంటి ఒడిదుడుకులను అధికమించటకు ఈసంకట హర గణపతి చతుర్థి వ్రతమును పురాణంలో మహర్షులు మిగతా 2 లో

### సీఎం జగన్ ప్రభుత్వం

# వృద్ధులకు వరం

**- పింఛన్ తోనే మా జీవన మనుగడ**

**- రూ.52.31 కోట్లు సంక్షేమ లబ్ధి.. రూ.4 కోట్లతో అభివృద్ధి పనులు**

**పాకాల, మేజర్‌న్యూస్:** శనివారం పాకాల మండలం దామల చెరువు పంచాయతీ పరిధిలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి 2వ రోజు గడప గడపకు మహా పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. మసీదు వీది, సందు వీది, శ్రీహరిపురం, నల్లానివారి పల్లి, జనపవీది, మిగతా 2 లో

### ప్రశాంత వాతావరణంలో

# నూతన సంవత్సర వేడుకలు

- వైన్ షాపులు బార్‌లను నిర్ణీత సమయంలో మూసివేయాలి
- బైక్, కార్ రేసింగ్ పాల్పడితే కఠిన చర్యలు
- 31 నైట్ స్పెషల్ డ్రైవ్‌లో బ్రీత్ ఎనలైజర్ల ఏర్పాటు
- పట్టుబడి మరలా అదే నేరానికి పాల్పడిన వ్యక్తులను మేజిస్ట్రేట్ ముందు హాజరు
- జిల్లా ప్రజలకు ఎస్పీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రశాంతమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని, బహిరంగ ప్రదేశాల్లో ఎలాంటి కార్యక్రమాలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి చెప్పారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 31 నైట్ బైక్ కార్ రేసింగ్‌లకు పాల్పడే వారినిపై మిగతా 2 లో



### దళితుల అభివృద్ధి కోసం

# టిడిపి కండువా కప్పుకున్నా

**: నెల్లెపల్లి పుష్ప రాజ్**



చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరిన పుష్ప రాజ్



పార్టీలో చేరిన అనంతరం చంద్రబాబును సన్మానిస్తున్న పుష్పరాజ్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** : గంగాధర నెల్లూరు నియోజకవర్గం నెల్లేపల్లి కి చెందిన డి పుష్పరాజ్ శుక్రవారం కుప్పంలో తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. నియోజకవర్గం ఉన్న గంగాధర్ నెల్లూరు పాలసముద్రం శ్రీరంగరాజపురం పెనుమూరు కార్వేటినగరం వెదురు కుప్పం వివిధ మండలాల నుండి అభిమానులు స్నేహితులు అశేష ప్రజల సమక్షంలో ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు పుష్పరాజ్ తో మిగతా 2 లో

## రాష్ట్ర పండుగగా కనకదాసు జయంతి

దాటతాయి..చేష్టలు గడప దాటవని ఎద్దేవా చేశారు. కుప్పంలో పీఈఎస్ మెడికల్ కాలేజీ సమీపంలోని కురుబ భవన్ వద్ద కురబల ఆరాధ్యదైవం భక్త కనకదాస్ విగ్రహాన్ని శుక్రవారం చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ..."కనకదాసు విగ్రహం ప్రారంభించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నా..ఇది ఎంతో పవిత్రమైన రోజు. కనకదాసు మహాభక్తుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి. కరుబలకు వన్నె తెచ్చిన వ్యక్తి. కనకదాసు చరిత్రకు తిరుగులేదు. కుల వ్యవస్థపై కనకదాసు రాజీలేని పోరాటం చేశారు. వెంకటేశ్వరస్వామి, శ్రీకృష్ణభగవానులు కనకదాసుకు దర్శనం ఇచ్చారంటే అదీ ఆయన గొప్పతనం. కనకదాసుకుని తలుచుకుని నెత్తిన కొబ్బరికాయలు కొట్టుకుంటున్నారు...అది దేవుడి సంకల్పం. ఒకప్పుడు కురబ అంటే గొర్రెలు మేపేవారు, కంబళ్లు తయారు చేసేవారు. మన నాగరికతను మర్చిపోతే మనం మనుషులం కాదు. దాన్ని గుర్తుంచుకుని భవిష్యతుకోసం కష్టపడాలి. కురుబ కులానికి చెందిన యువత కూడా బాగా చదువుకుని నేడు ఐటీ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. టీడీపీ వచ్చాక ఇక్కడ ట్రైనింగ్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తాం. శాంతిపురం మండలం శికకూరుబూరులో రూ.20 లక్షలతో, కదిరి ముత్తనపల్లిలో రూ.10 లక్షలతో కమ్యూనిటీ భవనాలు నిర్మించాం. కొటాలలో రూ.6 లక్షలు, ఏపూరులో 7 లక్షలతో కూడా కమ్యూనిటీ భవనాలు నిర్మించాం. కురుబలను రాజకీయం, ఆర్థికం, సామాజికంగా పైకి తీసుకొచ్చి శక్తివంతమైన జాతిగా తయారు చేసే బాధ్యత నాది. భవిష్యత్తులో కురబ వర్గానికి చెందిన వారికి టీటీడీ మెంబర్ గా అవకాశం ఇస్తా. కనకదాసు జయంతిని రాష్ట్ర పండుగలా నిర్వహిస్తాం. కురుబలకు సీట్లు ఇస్తాం....ఎమ్మెల్సీలుగా అవకాశం ఇస్తాం అని చంద్రబాబు అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక కురుబ కార్పొరేషన్ కు రూపాయి కూడా ఇవ్వలేదు. గొర్రెల కాపరులకు పైసా కూడా రుణం ఇవ్వలేదు...మరి దేనికి ఆ కార్పొరేషన్.? కురుబలను ఉన్నత విద్యా వంతులుగా మార్చే బాధ్యత నేను తీసుకుంటా. గొర్రెలు మేపుకోవాలంటే ఇబ్బందులు పడుతున్నారు...ఎండలు, వానల్లో తడుతుస్తున్నారు. చెరువు కంఠంలో మీరు గొర్రెలు మేపుకోవడానికి గతంలో పట్టాలు ఇచ్చాను. అధికారంలోకి వచ్చాక ఎక్కడ ఖాళీ భూములు ఉన్నా, అడవుల్లోనూ మేతకు భూములు కేటాయిస్తాం. గొర్రెల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ఫాంలు ఏర్పాటు చేస్తాం. సబ్సీడీలో రుణాలు కూడా ఇస్తాం. వారసత్వంగా వృత్తులు వస్తాయి...మారిన ఆధునీకరణకు అనుగుణంగా వృత్తులు కాపాడుతాం. చనిపోయిన గొర్రెల కాపరులకు రూ.10 లక్షల బీమా అందిస్తాం. శాంతిపురంలో కురబ దేవాయలాయనికి చెందిన 18 భూమిని కబ్జా చేశారు..మర్యాదగా తిరిగి ఇచ్చేయకపోతే మక్కెలు ఇరగగొట్టి వెనక్కి తీసుకుంటాం. మన భూములు రీ సర్వే చేసి..వారసత్వంగా ఇచ్చిన పాసు పుస్తకాల్లో పైన జగన్ ఫోటో వేసుకున్నాడు. మా తాతగా ఎప్పుడు మారావు జనగ్ అని మీరు నిలదీయండి. పొలాల చుట్టూ రాళ్లుబాది వాటిపై జగన్ దిష్టిబొమ్మరు పెట్టుకున్నాడు. మీ ఆస్తి కూడా మీకు చెందకుండా చేసే కుట్ర చేస్తున్నాడు. రామకుప్పం మండలం, వయపరెడ్డిపల్లె గ్రామానికి చెందిన భారతికి చెందిన సొంత భూమిని 22ఏ ప్రభుత్వ భూమి అని ఆధారాలు మార్చేశారు. దీంతో మనస్తాపంతో ఆమె విషం తాగి ఆత్మహత్యాయత్నం చేశారు..ఇదే పరిస్థితి అందరికీ వస్తుంది. భారతికి న్యాయం చేసే బాధ్యత నాది. టీడీపీ వెనకబడిన వర్గాల పార్టీ. బీసీల అభ్యున్నతికి నిధులు కేటాయిస్తాం, ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేస్తాం. 42 ఏళ్ళుగా టీడీపీని ఆదరిస్తున్న బీసీలు, కురుబలను ఆదుకునే బాధ్యత మాది." అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

### ప్రశాంత వాతావరణంలో
## నూతన సంవత్సర వేడుకలు

కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూతన సంవత్సరం నేపద్యంలో మద్యం మత్తు చేవించి వాహనాలు నడిపి పట్టుబడితే జరిమనాతో పాటు వాహనాలను సీజ్ చేస్తూ... మోటర్ డ్రైవింగ్ చట్టం 185 ప్రకారం చర్యలతో పాటు...డ్రంకెన్ డ్రైవింగ్ జరిమానా రూ.10,000, లేదా 6 నెలల జైలు శిక్ష, మూడు నెలలు డ్రైవింగ్ లైసెన్స్ తాత్కాలికంగా రద్దు చేస్తామన్నారు.

## మొదటి పేజీ తరువాయి

యువత మద్యం తాగి బైకులు నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నాయని, ప్రభుత్వం నిబంధనల ప్రకారం బార్లు మూసి వేయడం జరుగుతుందని, ఒంటి గంట పైన రోడ్లపై మద్యం చెవించి ద్విచక్ర వాహనాలు నడిపే వారికి బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్షలు నిర్వహించి వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. గతంలో మద్యం చేవించి వాహనం నడిపి పోలీసులకు పట్టుబడిన వారు మరల పట్టుబడితే మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించడం జరుగుతుందన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సాంస్కృతికంగా కించపరిచేలా అశ్లీల నృత్య కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుమతులు లేదన్నారు. అలగే అన్ని వైన్ షాపులు, బార్లను నిర్ణీత సమయంలో మూసివేయాలి. అయితే మద్యం మత్తులో ఉన్నవారు తప్పించుకో లేరు అని ఆయన స్పష్టం చేశారు. అర్ధరాత్రి తర్వాత న్యూయర్ వేడుకలను జరుపుకునే వారు ముందస్తు అనుమతి తీసుకోకుంటే కేసు నమోదు చేస్తామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కట్టిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. డిసెంబరు 31 రాత్రి నగరంలో భారీగా పోలీసులను మోహరించి రోడ్లు పై చెక్ పోస్ట్లు, పికెట్లను ఏర్పాట్లు చేసీ రాత్రి 10 గంటల నుండి వాహనాలను తనిఖీ చేయడం ప్రారంభించి తెల్లవారుజామున 2 గంటల వరకు కొనసాగించడంతో పాటు స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి ఏలాంటి ఘటనకు తావివ్వకుండా చూస్తామన్నారు. నూతన సంవత్సర సందర్భంగా నగరంలోని శ్రీనివాస సేతు, యూనివర్సిటీ ఫ్లైఓవర్లను రాత్రి పది గంటల నుంచి మూసి వేయబడతాయని, ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి లు వెంకట్రావు పరిపాలన, కులశేఖర్ శాంతి భద్రత, ఎస్బి డిఎస్పి గిరిధర పాల్గొన్నారు.

### దళితుల అభివృద్ధి కోసం
## టిడిపి కండువా కప్పుకున్నా

మాట్లాడుతూ పార్టీకి అండగా ఉండాలని కార్యకర్తలకు అందుబాటులో ఉండి నియోజకవర్గ పరిధిలో విస్తృతంగా ప్రభుత్వ వైఫల్యాలను అవినీతి అక్రమాలపై నిరంతర పోరాటాలు చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పుష్పరాజుకు సూచించారు ఈ సందర్భంగా అక్కడే ఉన్న జిల్లా నాయకులు అందరికీ పుష్పరాజుని పరిచయం చేసి పుష్పరాజు సేవలను నియోజకవర్గ పరిధిలోనే కాకుండా జిల్లా స్థాయిలో కూడా వాడుకోవాలని అక్కడ ఉన్న నాయకులకు చంద్రబాబు సూచించారు

అలాగే తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గంగాధర్ నెల్లూరు మండలం నెల్లెపల్లి హైస్కూల్ స్కూల్లో ముఖ్యమంత్రి హోదాలో పాల్గొన్నప్పుడు అప్పటి గ్రామ పంచాయతీ సర్పంచ్ అయిన పుష్ప రాజ్ అధ్యక్షతన జరిగిన సభ గురించి చంద్రబాబు గుర్తు చేసుకున్నారు

అలాగే ఈ సందర్భంగా చంద్రబాబుతో పుష్ప రాజ్ మాట్లాడుతూ పార్టీ ఏ పని అప్పజెప్పిన నిస్వార్ధంగా కార్యకర్తలకు అండగా ఉంటూ నాయకులలో సమన్వయం నింపుతూ అందరిని కలుపుకొని ఎలాంటి భేషజాలకు తావు లేకుండా పార్టీ ప్రకటించిన అభ్యర్థిని గెలిపించి తీసుకొని వచ్చి మీ ముందు నిలబడతామని చంద్రబాబుకు మాటిచ్చారు

పుష్పరాజ్ వెంట సీనియర్ నాయకులు బొప్పిగానిపల్లి దేవరాజుల నాయుడు గంగాధర్ నెల్లూరు మాజీ మండల అధ్యక్షులు దేవ సుందరం ఎట్టేరి స్వామినాథన్ ఆంజనేయులు వాసుదేవ శెట్టి శెట్టి లక్ష్మిరెడ్డిపల్లి జ్యోతి బుక్కపట్నం మాజీ సర్పంచ్ దేవరాజు రెడ్డి మాజీ సర్పంచ్ బుక్కపట్నం మనీ ఉమా శంకర్ రెడ్డి వెజ్ పల్లి నెల్లేపల్లి యూత్ రాజేష్ సురేష్ సామేలు చిన్న తంబి రాజా రాబిట్ జై కుమార్ సీకే బాబు పాలనాశం ఫ్రాంక్లిన్ జయరాజ్ కిషోర్ రఘు కిరణ్ సోమశేఖర్ లారెన్స్ వెంకటేష్ పరదేశి రజిని వినోద్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

### కాణిపాకంలో వైభవంగా
## సంకట హర గణపతి వ్రతం

తెలియజేసి యున్నారు. అటువంటి ఈవ్రతమును వినాయక దే స్వయంగా వెలిసిన కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో చేసుకొంటే విద్యార్థులకు విద్య, ధనార్థులకు ధనము, పుత్రార్థులకు పుత్రులు,మోక్షాదులకు మోక్షము,వ్యాపారిస్తులకు వ్యాపారము, ఉద్యోగ సమస్య ఉద్యోగం వంటి రెట్టింపు ఫలితములు కల్గును. కాబట్టి యావన్మాది భక్తాదులందురూ కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి సన్ని ధిలో నిర్వహించే సంకట హర చతుర్థి పర్వదిన్నాన్ని పురష్కరించుకొని సంకట హర గణపతి వ్రతం పూజా కార్యక్రమంలో పలువు భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు బడులు తీర్చుకోవడం అనువాయితిగా మారిందని ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఈవో ఎ. వెంకటేశులు తెలిపారు.అందులో భాగంగానే శనివారం సంకట హారగణపతి వ్రతం,సాయంత్రం బంగారు రథోసత్సవం వంటి సేవాకార్యక్రమంలో పాల్గొని మొక్కు బడులు తీర్చుకున్నారు అని వారి తెలిపారు.

## రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేది టిడిపి, జనసేననే

గెలిపించాలన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉన్న 14 నియోజకవర్గాల్లో అన్నింటినీ కైవసం చేసుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రానికి అనుభవం ఉన్న చంద్రబాబు, ఆశయం ఉన్న పవన్ కళ్యాణ్ ఇద్దరూ ఏకమయ్యారని, ఇద్దరి సారధ్యంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు. ప్రశ్నించే నైజం కలిగిన తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నో సమస్యలను ప్రశ్నించే పరిష్కరించేలా చేశారన్నారు. ఉద్దానం కిడ్నీ బాధితుల సమస్యల, విశాఖ ఉక్కు సమస్య, అన్నమయ్య బాధితుల పక్షాన పోరాడటం, కౌలు రైతలుకు సొంత నిధులను అందించడం ఇవన్నీ ఆశయంతోనే చేశారన్నారు. అలాగే ఎన్నో పరిశ్రమలు తీసుకువచ్చిన అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ల కలయిక రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుందనడంలో ఏమాత్రం సందేహం లేదన్నారు. ధనం, దౌర్జన్యం, దొంగ ఓట్లతో గద్దెనెక్కాలనుకుంటున్న జగన్ మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జిల్లా కమిటీ సభ్యులు, అనుబంధ విభాగాల నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జిలు, పాయింట్ ఆఫ్ కాంటాక్ట్స్, మండల అధ్యక్షులు, జనసైనికులు వీరమహిళలు పాల్గొన్నారు.

## సీఎం జగన్ ప్రభుత్వం వృద్ధులకు వరం

బజార్ వీది, రెడ్డి వారి వీది, ఊటు కాల్వ, మఖాన్ వీదిలలో చేపట్టిన మాహా పాదయాత్రకు ప్రజలు నీరాజనాలు పలికారు. ప్రతి ఇంటా సంక్షేమ పథకాల బుక్ లెట్ ను అందజేశారు. సంక్షేమ లబ్ధిని, చేసిన అభివృద్ధిని వివరించారు. ప్రతి ఇంటా మోహిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది. ప్రజలు తమకు అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని మోహిత్ రెడ్డి వద్ద హర్షం వ్యక్తం చేశారు. అంగన్ వాడే కేంద్రం సందర్శించి వారితో ముచ్చటించారు. కల్మషం లేని చిన్నారుల మాటలతో మోహిత్ రెడ్డి మురిసిపోయారు. ట్రాక్టర్ గ్యారేజ్‌లో మెకానిజం చేసి ఆకట్టుకున్నారు.

### నారాయణ స్వామికి కాకుండా ఎవరికిచ్చిన
## గెలిపించుకుంటాం

వ్యక్తం చేశారు. గతంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కోసం గెలిపించామని, నియోజకవర్గ ప్రజలకు ఆయన చేసింది ఏమీ లేదన్నారు. ఆయనకు ఆయన కుటుంబ సభ్యులకు కాకుండా ఎవరికి టికెట్ ఇచ్చినా గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. మనమంతా వచ్చే ఎన్నికలలో కలసికట్టుగా పోరాడి నారాయణ స్వామికి టికెట్ ఇస్తే ఓడిస్తామని, మిగిలిన ఎవరికిచ్చినా అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని చెప్పారు. మంత్రిని కలిసిన కార్వేటి నగరం జగదీష్ రెడ్డి, పెనుమూరు కన్వీనర్ సురేష్ రెడ్డి, సిహెచ్ రామకృష్ణారెడ్డి, నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ఎంపీటీసీలు, సర్పంచులు పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం లో క్రికెట్ విన్నర్స్, రన్నర్స్ కు బహుమతులు అందజేసిన వైస్ ఎంపీపీ రోజా ప్రభాకర్ రెడ్డి

**ఐరాల,(మేజర్ న్యూస్)** ఆంధ్ర ప్రదేశ్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఐరాల మండలం యం.పైపల్లి గ్రామ సచివాలయం పరిధిలో కిరికిట్ ఆటను ఐరాల మండల వైస్ యం పి పి రోజా ప్రభాకర్ రెడ్డి చేతులుగా మీదుగా ప్రారంభించారు. అనంతరం జంగాల పల్లి గ్రామానికి చెందిన టీమ్ కు ,సొంత నిధులతో మండల వైఎస్ ఎం. పి పి రోజా ప్రభాకర్ రెడ్డి చేతులు మీదగా అంద జేశారు. అందులో జంగాలపల్లి టీమ్ కు లి5116/-లి రూపాయలు, అలాగే రన్నర్స్ గా నిలిచిన లిమోటకం పల్లెలి టీమ్ కు లి3116/-లి రూపాయలు అందించడం జరిగింది. అలాగే క్రికెట్ మ్యాచ్ లో ప్రతిభ కనబరిచిన చరణ్ కు లిమ్యాన్ ఆఫ్ ది సిరీస్‌లి బహుమతి కింద 1116/- రూపాయలు, అలాగే మణికంఠన్ కు లిమ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌లి బహుమతి కింద 1116/- రూపాయలు తన సొంత డబ్బులు అందించడం జరిగింది. క్రికెట్ బాగా ఆడిన క్రీడాకారులను



ప్రోత్సహించి బహుమతులు ను రోజా ప్రభాకర్ రెడ్డి గారు అందజేశారు. అలాగే పాల్గొన్న క్రీడాకారులు అందరికీ మధ్యాహ్నం భోజన వసతి కూడా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్డీ కుసుమ కుమారి, సర్పంచ్ జమున, స్థానిక నాయకులు మునస్వామి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రమీల, మరియు యువత, సచివాలయ సిబ్బంది , వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు.. స్వెటర్లు వితరణ...!



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పంలోని రోసా మిస్టికా పాఠశాల వారి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేజిఎఫ్ లోని "గస్పర్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు శనివారం నాడు దుప్పట్లు మరియు స్వెటర్లను వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకురాలు రూబీ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థిని విద్యార్థుల్లో సామాజిక దృక్పథాన్ని కల్పించాలనే ఉద్దేశంతో తమ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిత్యం చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగానే ఈనెల క్రిస్మస్ సందర్భంగా పేదవారికి దుప్పట్లు, స్వెటర్లు ,నిత్యవసర సరుకులను వితరణ చేశామని, అందులో భాగంగానే శనివారం నాడు కూడా కేజీఎఫ్ ప్రాంతంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు, స్వెటర్లను తమ పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల చేతుల మీదుగా పంచిపెట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఇటువంటి కార్యక్రమాల వలన చిన్న వయసులోనుండే పిల్లలకు ఎదుటివారికి సహాయం చెయ్యాలనే ఆలోచన ఏర్పడాలనే ఉద్దేశంతో చదువుతోపాటు తమ పాఠశాలలో ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయినీలు సిస్టర్ షర్మిల, దుర్గ, ఉపాధ్యాయులు సుగంధ మని, పలువురు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా'తో క్రీడలపై ఆసక్తి





**కుప్పం, మేజర్ న్యూస్:** యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించి ఉత్తమ క్రీడాకారులుగా తయారు చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ అన్నారు.కుప్పం మున్సిపాలిటీ లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం 16వ వార్డుకు సంబంధించిన సచివాలయం 2 లో రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆటగాళ్లతో శనివారం కుప్పం స్టేడియంలో కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ వచ్చి క్రీడాకారులతో సరదాగా వారికి క్రీడా స్ఫూర్తినిచ్చి అందరూ క్రీడలలో రాణించాలని ప్రతి ఒక్కరిని ఎంకరేజ్ చేస్తూ భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 17 వ వార్డు కౌన్సిలర్ రంగన్న , 8వ వార్డ్ కౌన్సిలర్ గణపతి, 12వ వార్డు కౌన్సిలర్ మోహన్ రామ్ ,ఆంజనేయ స్వామి గుడి చైర్మన్ కుమరేషన్, మైనార్టీ అధ్యక్షులు సర్దార్ భాషా , సచివాలయ కన్వీనర్ రాజా మరియు రత్న మరియు స్పోర్ట్స్‌లో పాల్గొనడానికి వచ్చిన విద్యార్థి విద్యార్థులు స్పోర్ట్స్ మేనేజ్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## విసి శ్రీకాంత్ రెడ్డి కి అభినందనల వెల్లువ



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మనోవిజ్ఞానశాస్త్ర ఆచార్యులు ఆచార్య వంగిమల శ్రీకాంత్ రెడ్డి కి శుక్రవారం పలువురు విద్యార్థి సంఘాల నేతలు, ఉద్యోగ సంఘాలు ఉద్యోగ సంఘాల నేతలు, విద్యార్థులు, పరిశోధకులు, రాష్ట్రస్థాయి అధికారులు అభినందనలు తెలిపారు. ఇందులో భాగంగా శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వీసి ఆచార్య డి. భారతి, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజిని, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్ పర్సన్ ఆచార్య శెట్టిపల్లి రత్నకుమారి, ఆచార్య నాగిరెడ్డి, పలు డిగ్రీ కళాశాల యాజమాన్యాలు, డైరెక్టర్లు, ప్రిన్సిపాల్ లు పుష్పగుచ్చాలు, దుశ్శాలువలతో విసిని ఘనంగా సత్కరించారు.

# అంగన్వాడీల పోరాటానికి మద్దతు తెలిపిన చంద్రబాబు

### - కుప్పంలో నిరసన శిబిరానికి వెళ్లి సంఘీభావం తెలిపిన చంద్రబాబు



**కుప్పం, మేజర్ న్యూస్:** అంగన్వాడీలు చేసే న్యాయబద్ధమైన పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం 20 రోజులుగా అంగన్ వాడీ వర్కర్లు ఆందోళనలు చేస్తున్న ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగిన అంగన్వాడీలకు చంద్రబాబు నాయుడు కుప్పంలో శనివారం సంఘీభావం తెలిపారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ..."టీడీపీ హయంలో రెండుసార్లు మీకు వేతనాలు పెంచాం. నేడు మీ పట్ల ఈ ప్రభుత్వం ప్రదర్శిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నా. సమస్యలపై ఆందోళనలకు దిగితే పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఈ ప్రభుత్వం మీ డిమాండ్లు పరిష్కరించకుంటే మేం అధికారంలోకి వచ్చాక న్యాయం చేస్తా. అంగన్వాడీల సమస్యలు మ్యానిఫెస్టోలో పెట్టి పరిష్కరిస్తాం. మీరు ఐక్యంగా ఉంటే ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదు. మీకు షో కాజ్ నోటీసులు ఇచ్చిన అవి తాత్కాలికం మాత్రమే. మీరు నా నియోజకవర్గంలో పోరాడుతున్నారు... ఉద్యోగాల నుంచి ఇప్పుడు మిమ్మల్ని అధికారులు తీసేస్తే నేను వచ్చాక మళ్ళీ నియమిస్తా. ప్రజాస్వామ్యంలో పోరాడే హక్కు అందరికీ ఉంది. మేము శాశ్వతం కాదు.. ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి.. ప్రభుత్వం మీకు అండగా ఉండాలి. మీ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. నేను 14 ఏళ్లు సీఎంగా చేసిన అనుభవం ఉంది.. కానీ ఆందోళనలు చేసేవారిని నేను ఎప్పుడూ ఎవరిని బెదిరించలేదు. మిమ్మల్ని ఇబ్బంది పెట్టడం ఈ ప్రభుత్వానికి మంచిది కాదు" అని చంద్రబాబు అన్నారు.

## శాంతి భద్రతలకు భంగం వాటిల్లితే కఠిన చర్యలు తప్పవు

### : డి.ఎస్.పి సుధాకర్ రెడ్డి



**గంగవరం, మేజర్‌న్యూస్:** పలమనేరు సబ్-డివిజన్ లోని పలమనేరు, పుంగనూరు, బంగారు పాలెం, వి.కోట, కుప్పం టౌన్ మరియు ఇతర మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని శాంతి భద్రత లకు ఎటువంటి భంగం వాటిల్లకుండా ఎవరి ఇంట్లో వారు చేసుకోవా లని డి.ఎస్పీ తెలియజేసారు. పలమనేరు సబ్ డివిజనల్ కార్యాలయం నందు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను 31వ తేది రాత్రి పది గంటలు తరువాత ప్రజల గుంపులు గుంపులు తిరుగుడం కాని ఒకే ప్రదేశంలో ఉండడం కాని చేయకూడదని, రాత్రి వాహనాల తనిఖీలు ఉంటుందని, మద్యం సేవించడం గాని ముగ్గురు వ్యక్తులు ప్రయాణించడం గాని. నేషనల్ హైవే పై బైకు రేస్ చేయడం చేస్తే వారిపై కేసులు నమోదు చేయడము జరుగునన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా ఎటువంటి కేక్ కటింగ్ కార్యక్రమాలు వీధులలో లేదా రోడ్లపై చేయకూడదు. కేక్ కటింగ్ చేయాలనుకునే వారు తమ తమ ఇళ్లలోనే వారి కుటుంబ సభ్యులతో నూతన సంవత్సరం వేడుకలు చేసుకోవాలన్నారు.రాత్రి 10 గంటల పైన బార్స్, హెూటల్స్, రెస్టారెంట్ లు మరియు టీ అంగళ్లు మూసివేయాలని హెచ్చరించారు. ఎటువంటి ఎంటర్టైన్మెంట్ కార్యక్రమాలు పబ్లిక్, ప్రైవేట్ ప్రదేశాలలో నడుపుటకు అనుమతి లేదు. ఏదేని కార్యక్రమాలు చేయుటకు ముందస్తు పర్మిషన్ డీఎస్పి నుండి పొందవలెను. లేనిచో చట్ట రీత్యా చర్య తీసుకోబడునని తెలిపారు. అసభ్య కరమైన అంశాలు పోస్ట్ చేయరాదు. 31వ తేదీ రాత్రి యువత తాగిన మైకంలో అత్యుత్సాహం ప్రదర్శిం చకుండా వేడుకను ప్రశాంతంగాజరుపుకోవాలి. ఈ సంవత్సరం వేడుకల్లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

# మధుర గాయకుడు ఘంటసాల

### ఘంటసాల పురస్కార ప్రధానోత్సవంలో వక్తలు






**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్** మధుర గానామృ తంతో యాత్ ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిన మరుపు రాని మధుర గాయకుడు.. ఘంటసాల అని పలువు వక్తలు కొనియాడారు. సాహిత్య విలువలకు, సంగీత సంస్కృతికి దర్పణం పట్టిన ఘంటసాల సంగీత సంపదనను భావితరాలకు అందించి సంగీత విశిష్టతను చాటాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఘంటసాల కతజయంగ్ ఉచ్చువాల్లో భాగంగా భారత కళాక్షేత్రం సహకారంతో ఘంటసాల వారి కోడలు కళామామణి పార్వతిరవి ఘంటసాల అధ్వర్యంలో భారత కళాక్షేత్రం ఆధ్వర్యంలో శనివారం రాత్రి మహతి కళాక్షేత్రంలో ఘంటసాల పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి ఫిలిం సొసైటీ చైర్మన్ ఎం. వేణుగోపాల్రెడ్డి, ఢిల్లీకి చెందిన సీనియర్ జర్నలిస్ట్ వెంకటపల్స్ హైదరాబాద్ కు చెందిన రైటర్, ఆర్టిస్ట్ కృష్ణవేణి కళకోషన్లు హాజరై ప్రసంగించారు. తన కంఠస్వరంతో అద్భుత సంగీతాన్ని అందించి. అజరామరుడై నిలిచిన ఘంటసాల ఆదర్శనీయులని కొనియాడారు. ఆయన పేరున ప్రతి ఏటా వారి కోదలు పార్వతి రవి ఘంటసాల ఆధ్వర్యంలో ఘంటసాల పురస్కారాలు అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ద్వారం లక్ష్మక్ ఘంటసాల పురస్కారాన్ని అందించి ఘనంగా సత్కరించారు. అలాగే నాటాచార్యులు శ్రీనివాస్ ధనశ్రీ, మృదంగం విద్యాంసుడు. సుధాకర్లకు ప్రత్యేక ఘంటసాల పురస్కారాలతో సత్కరించారు.

**నయనాందకరం ఘంటసాల సంగీత నృత్యాభినయం....**

ఘంటసాల పురస్కార ప్రధానోత్సవంలో భాగంగా ఘంటసాల పాటలకు పార్వతిరవి ఘంటసాల, వారి శిష్య బృందం ప్రదర్శించిన భరతనాట్య నృత్యాభినయం నయనాందకరంగా సాగింది. దినకరా.. శుభకరా... బృహ్మ కడిగిన పాదము... కేషశైలావాసా.... శివశంకర్... శివానందలన హరి... వంటి అద్భుతమైన పాటలకు చక్కటి అభినయం, హావభావాలతో నృత్యం చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. దీనికి ముందు వీనీ మహల్ రోడ్డులోని ఘంటసాల విగ్రహానికి ఘంటసాల కోడలు పార్వతి, రవి ఘంటశాల పుష్పాంజలు గట్టించి నివాళులర్పించారు.

### పరమహంస యోగానంద విద్యాలయంలో
## నూతన సంవత్సర వేడుకలు



**శాంతిపురం మేజర్ న్యూస్** శ్రీ పరమహంస యోగానంద విద్యాలయంలో శనివారం ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు జరపడం జరిగింది. విద్యార్థులు వివిధ రాష్ట్రాలకు చెందిన వస్త్రధారణతో, మన ఇతిహాసాలైన రామాయణం మహాభారతం లోని పాత్రల వేషధారణలో విచ్చేసి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు.వారికి విద్యాలయ ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులకు కొత్త సంవత్సరాన్ని ఉద్దేశించి విద్యాలయ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నూతన కాంతులతో వారు విద్యలో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని విద్యాలయానికి మంచి పేరు ప్రతిష్టలను తీసుకురావాలని తెలియజేస్తూ,విద్యార్థులకు నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం విద్యాలయం లోని ఉపాధ్యాయులకు నూతన సంవత్సరం కారణంగా బహుమ తుల ప్రధానోత్సవం జరిగింది. ఉపాధ్యాయులు ఒకరి కొకరు బహుమతులు ప్రధానం చేసుకొని నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపు కొన్నారు.

## డిసెంబర్ 31 రాత్రి నిబంధలను దాటితే చర్యలు తప్పవు



**శాంతిపురం మేజర్ న్యూస్** శాంతిపురం మండలంలోని గ్రామ ప్రజల కు యువతకు డిసెంబర్ 31 రాత్రి నిబంధలను దాటితే అటువంటి వారిపై చర్యలు తప్పవు అని రాళ్ళబూదుగూరు ఎస్సై సుమన్ తెలిపారు.ప్రశాంత మైన వాతావరణంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు జరుపు కోవాలని 31వ తేదీ ఆదివారం సాయంత్రం నుంచి ప్రధాన రహదారుల్లో అతిగా మద్యం సేవించి వాహనం నడపటం, మైనర్లు వాహనాలు నడపటం చేయకూడదని అన్నారు. ప్రజలకు ఇబ్బంది కరంగా బహిరంగ ప్రదేశాల్లో కేక్ లు కోయడం చేయటం వంటి పనులు చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అలాగే డ్రంకన్ డ్రైవ్ నిర్వహిస్తామని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డ వారిపై కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు.నూతన సంవత్సర వేడుకల్లో ... శృతిమించితే కేసులు నమోదు చేస్తాం:సిఐ రాజశేఖర్ 30సీటీఆర్36

చంద్రగిరి, మేజర్‌న్యూస్:
నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, వేడుకలు శృతిమించితే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని చంద్రగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ తెలిపారు. నూతన సంవత్సర సందర్భంగా డిసెంబర్ 31 తేదీన రాత్రి మద్యం తాగి బైక్ నడపడం బైకులపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ కేరింతల కొడుతూ బైకులను స్నేక్ డ్రైవింగ్ చేస్తూ తోటి వారికి ఇబ్బంది కలిగిస్తూ అశాంతి వాతావరణం కలిగించాలని చూస్తే వారిని గుర్తించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ రాజశేఖర్ హెచ్చరించారు. రాత్రి 12 తరువాత కేకులు కట్ చేసిన డాన్సులు చేసిన మద్యం సీసాలతో బహిరంగంగా కనిపించినా వారిపై చర్యలు

# 3న విజయవాడలో పంచాయతీరాజ్ రాష్ట్ర స్థాయి సదస్సు

**- 1 తేదీ నుండి రెండో దశ ఉద్యమం ప్రారంభం - రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య**

**తిరుపతి, మేజర్‌న్యూస్:**
రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీరాజ్ వ్యవస్థ అస్తవ్యస్తంతో పాటు గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల కాకపోవడం, అభివృద్ధికి నోచుకోకపోవడం వంటి జనవరి మూడో తేదీన విజయవాడలో పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర సదస్సు జరగనున్నట్లు పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య మీడియాకు తెలిపారు. శనివారం తిరుపతిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సింగంశెట్టి సుబ్బరామయ్య మాట్లాడుతూ తాడేపల్లి సి కె కన్వెన్షన్ హాలులో మూడో తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు రాష్ట్ర స్థాయి సదస్సు ప్రారంభం కానున్నట్లు పేర్కొన్నారు. ఈ సదస్సు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిపి రాజేంద్రప్రసాద్ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మీ



ముత్యాలరావు గార్ల అధ్యక్షతన జరుగుతుందని చెప్పారు. ఈ రాష్ట్ర స్థాయి సదస్ కు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొంటారని కావున పార్టీలకు అతీతంగా రాష్ట్రంలోని 12,918 గ్రామ పంచాయతీల సర్పంచులు మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, జిల్లా పరిషత్ చైర్మన్లు హాజరుకావాలని కోరారు. వారితో పాటు నగరపాలక మున్సిపాలిటీలలోని కౌన్సిలర్లను కూడా ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడానికి రాష్ట్ర పంచాయతీరాజ్ సదస్సుకు ప్రతిపక్ష నాయకులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ఆయన సదస్సులో పాల్గొని మద్దతు ను ప్రకటించనున్నట్లు సింగంశెట్టి సుబ్బరామయ్య చెప్పారు. అలాగే జనవరి ఒకటో తేదీ నుంచి గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ రెండోదశ ఉద్యమాన్ని కూడా ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

## ప్రముఖ విద్యావేత్త రామకృష్ణారెడ్డికి గౌరవ డాక్టరేట్ ప్రదానం

**తిరుపతి అర్బన్ మేజర్ న్యూస్**



ప్రముఖ విద్యావేత్త, ఆర్కే అబాకస్ ఛైర్మన్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు. ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్శిటి (ఐఏఓ) వారి ఆధ్వర్యంలో హెూసూర్ నందు ఆర్కే అబాకస్ ఛైర్మన్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డికి గౌరవ డాక్టరేట్ ప్రదానం అట్టహాసంగా జరిగింది. విద్యారంగంలో ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం జరిగింది. ఒక చిన్న మధ్యతరగతి వ్యవసాయ రంగంలో పుట్టి, విద్యారంగంలో రాణించి, విద్యారంగానికి వైవిధ్యమైన సేవలు చేసి, వేలాది మంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతూ గౌరవ డాక్టరేట్ పొందిన డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డిని పలువురు విద్యావేత్తలు, పారిశ్రామిక, రాజకీయ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ సందర్భంగా తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్శిటి (ఐఏఓ) వారు గౌరవ డాక్టరేట్‌తో సత్కరించడం ఆనందంగా ఉందని, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో మరింత మందికి విద్యాదానం చేసే అవకాశం కల్పించడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. తిరుపతి వేద పండితుల ఆశీర్వాదం తన పుణ్యఫలంగా భావించారు.

## సరోజమ్మ మృతికి హర్షిత్ రెడ్డి నివాళి



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం వేమూరు గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత శివారెడ్డి తల్లి, బ్రాహ్మణ పట్టు ఎంపీటీసీ యోగానంద రెడ్డికి అమ్మమ్మ సరోజమ్మ మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి శనివారం గ్రామానికి వెళ్ళి ఆమె భౌతిక కాయానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

## ఎస్వియు విసికి పలువురి అభినందనలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:**



ఎస్వీయూ వీసీని నెడ్ క్యాప్ ఓఎస్డీ ఎస్వీయూనివర్సిటీ నూతన వీసీగా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ వీ. శ్రీకాంత్ రెడ్డి ని సహజ ఇంధన వనరుల అభివృద్ధి శాఖ ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ. రామాంజనేయ రెడ్డి, డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యానవన యూనివర్సిటీ సాంఖ్యక శాస్త్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.హరి మల్లికార్జున రెడ్డి లు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఆయనను సత్కరించారు.

## ఎంపీ గురుమూర్తిని కలిసిన ఎస్వీయూ విసి



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**
శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం నూతన ఉపకులప తిగా బాధ్యతలు చేపట్టిన ఆచార్య వి శ్రీకాంత్ రెడ్డి ఎంపీ డాక్టర్ గురుమూర్తిని తిరుపతిలోని వారి నివాసంలో మర్యాదపూర్వక కలిశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం ఢిల్లీ స్థాయిలో కావలసిన సహకారం అందించాలని కోరారు. కేంద్ర నిధులు సేకరించే ప్రయత్నం చేస్తానని ఎంపి చెప్పారు.సి యస్ ఆర్ (కార్పొరేట్ సోషియల్ రెస్పాన్సిబులిటీ) నిధుల సమీకరణ కోసం ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం అభివృద్ధి కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎంపీకి విసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్వియు బిసిడిఇ నివేదికను ఆవిష్కరించిన విసి

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని బిసిడిఈ కోఆర్డినేటర్ ఆచార్య కే.సుధారాణి ఆధ్వర్యంలో బీసీడీ ఈ కార్యక్రమాల నివేదిక పుస్తకాన్ని శనివా రం విసి చాంబర్లో ఉపకులపతి ఆచార్య వంగిమల్ల శ్రీకాంత్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఓఎమ్డి హుస్సేన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్వీయూ బీసీడీఈ కోఆర్డినేటర్ ఆచార్య కే.సుధారాణి బీసీడీఈ ఏర్పాటు దాని ఆవశ్యకత గురించి ఎన్ఈపి -2020 నిర్దేశించిన సూచనలు ప్రకారం విద్యార్థులను సమాజంలో భాగస్వాములు చేయడం ముఖ్య ఉద్దేశం అని వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి రాష్ట్రస్థాయిలో బోర్డ్ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రు ఎడ్యుకేషన్ ఏర్పాటు చేసిందన్నారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులం దరిని సమాజాభివృద్ధిలో కార్యక్రమాలలో భాగస్వాములుగా చేయడం ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. విసి ఆచార్య వి.శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను సమాజ సేవలో భాగస్వాములు చేసే వివిధ కార్యక్రమాలను ఒక పుస్తక రూపంలో తీసుకురావడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో విద్యార్థులను సమాజ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసిడిఈ అంబాసిడర్స్ డి.రమణ, డి. రాజరాజేశ్వరి, కే. శ్రీలత కిషోరి, వి.జగదీశ్వరి, పి.సునీత పాల్గొన్నారు.

## టిటిడి ఈవోని కలిసిన విసి

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నూతన ఈజీగా బాధ్యతలు చేపట్టిన ఆచార్య వి శ్రీకాంత్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ఏవి ధర్మారెడ్డిని శనివారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వక కలిశారు. ఎస్వియుతో పరస్పర అవగాహన ద్వారా ధార్మిక పరిశోధనాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.తితిదే ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యా సంస్థల అకడమిక్ ప్రోత్సాహంతో ముందుకు సాగుతాయన్నారు.

## రేపు స్విమ్స్ లో చిన్నపిల్లలకు ఉచిత టీకా ప్రారంభం :ఆర్.వి.కుమార్ వెల్లడి

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**
స్విమ్స్ శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల పిడియాట్రిక్స్ విభాగం వారి ఆధ్వర్యంలో జనవరి ఒకటో తేదీ నుంచి చిన్నపిల్లలకు ఉచితంగా వ్యాధి నిరోధక టీకా సేవలు ప్రారంభిస్తున్నట్లు స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కుమార్ తెలియజేశారు. ఒకటో తేదీ నుంచి ఏడో తేదీ వరకు ప్రతి నెల మొదటి వారంలో వ్యాధి నిరోధక ఉచిత టీకాలు శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల ఆసుపత్రిలో పీడియాట్రిక్ విభాగధిపతి డాక్టర్ పునీత్ పర్యవేక్షణలో పురిటి బిడ్డల నుంచి 10 సంఎల వయస్సు పిల్లలకు గవర్నమెంట్ షెడ్యూల్ ప్రకారం వేస్తారన్నారు. ఈ టీకాలను రూ.నెం: 13 నందు ఓపి. టైమింగ్ లో మాత్రమే వేయబడునని, దీనికి ఎటువంటి రుసుం చెల్లించవలసిన అవసరం లేదన్నారు.

**టీకాల వివరాలు:**

బి.సి.జి, ఓ.పి.వి, హెపటైటీస్-బి, పెంటావ్యాక్, రోటా వైరస్, న్యూమోకోక్కల్ కాంజుగేట్ వ్యాక్సిన్, ఐ.పి.వి, మీసిల్స్,/ఎం, జె.ఇ టి.డి, డి.పి.టి ఈ టీకాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలందరూ సద్యోగం చేసుకోవాలని కోరారు.

## అంకురలో అరుదైన శస్త్ర చికిత్స

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



రేణిగుంట రోడ్డులోని అంకుర ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు ఆ ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. అంకురలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్య బృందం సభ్యులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కడప జిల్లాకు చెందిన ఆరిఫ్ అలీ కుమారుడు ఫౌజ్జన్ అహ్మద్ (10) స్కూల్లో ఆడుకుంటున్న సమయంలో, ప్రమాదం సాత్తు ఓ పదునైన పిన్నులను మింగేసాడు. వెంటనే స్కూల్స్ సిబ్బంది కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.వెంటనే వారు స్కూల్ వద్దకు చేరుకొని కడపలోని స్థానిక ఆసుపత్రిలో సంప్రదించారు. అక్కడ వైద్యులు దీనికి చికిత్స అందించడం తమవల్ల కాదని చెప్పడంతో, తెలిసినవారు సహాయంతో తిరుపతిలోని అంకుర ఆసుపత్రిని సంప్రదించారు. అంకుర ఆసుపత్రిలోని పలమనాలజిస్ట్ డాక్టర్ నరసింహ, పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ విటల్ మోహన్ ఆధ్వర్యంలో వైద్య బృందం, ఆ బాలుడికి వైద్య పరీక్షలు నిర్వహించారు. బాబు పొరపాటున మింగేసిన పిన్ను ఊపిరితిత్తుల్లోని వాయునాలానికి అడ్డంగా ఇరుక్కుపోవడాని గమనించారు. వెను వెంటనే అప్రమత్తమై బాలుడికి శస్త్ర చికిత్స విజయవంతం నిర్వహించి, బాలుడు ప్రాణాలను కాపాడినట్లు తెలిపారు. ఇలాంటి అరుదైన శస్త్ర చికిత్సలు కూడా అంకుర ఆసుపత్రులు విజయవంతంగా నిర్వహిస్తున్నమన్నారు. అనుభవిజనులైన, అంకితభావం గల అన్ని విభాగాలకు చెందిన వైద్య బృందం అంకుర్ ఆస్పత్రుల్లో ఉండడంతో అరుదైన శస్త్ర చికిత్సలను కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అత్యధిక వైద్య పరికరాలతో తమ వద్ద వైద్యం అందుతుందని, రోగులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాధితుడు తండ్రి ఆరిఫ్ ఆలీ మాట్లాడుతూ తమ బిడ్డకు ప్రాణం బిక్ష పెట్టిన అంకుర ఆసుపత్రి వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ విటల్ మోహన్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ దినేష్, డాక్టర్ రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## తపస్య క్రీడా ఉత్సవ్ లో బహుమతలు ప్రధానం

**ముఖ్య అతిథిగా డాక్టర్ బషీర్ లలితమ్మ**



**రేణిగుంట మేజర్ న్యూస్:**
డాక్టర్ బషీర్స్ తపస్య పాఠశాలలో గత నాలుగు రోజులుగా సి.ఆర్.ఎస్ క్రీడా మైదానంలో నిర్వహించిన తపస్య క్రీడా ఉత్సవ్ కార్యక్రమం శనివారము ఘనంగా ముగిశాయి. ఈ క్రీడలలో విజేతలుగా గెలుపొందిన విద్యార్థులకు డాక్టర్ బషీర్స్ తపస్య పాఠశాల చైర్మన్ లలితమ్మచే బహుమతలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా విద్యార్థులను అర్జున, కర్ణ, ద్రోణ, భీష్మ అని నాలుగు విభాగాలుగా విభజించి స్పోర్ట్స్ ఉత్సవం ను నిర్వహించి ఈ నాలుగూ మొత్తం 450 మంది విద్యార్థులకు 25 ఈవెంట్స్ నిర్వహించామని తపస్య అధినేత విక్రమ్ శాలీ ప్రకటన ద్వారా తెలియజేసారు. ఈ సందర్భంగా తపస్య అధినేత విక్రమ్ శాలీ మాట్లాడుతూ... తపస్య పాఠశాల ప్రారంభించిన అతి కొద్ది కాలంలోనే ఇలా నాలుగూ రోజులు క్రీడా ఉత్సవంనూ నిర్వహించడమూ ఒక తపస్యకే సాధ్యం అని ఆయన అన్నారు. నేడు ఈ క్రీడా ఉత్సవ్ ఇంతలా విజవంతం కావడానికి తపశ్యా విద్యార్థులు ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు కె అనూష, మాధవి అషా, వీణా తదితరలు పాల్గోన్నారు.

## నూతన సంవత్సర యుటిఎఫ్ క్యాలెండర్ను ఆవిష్కరించిన మండల విద్యాశాఖ అధికారి




**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి విజయ కుమార్ మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర యుటిఎఫ్ క్యాలెండర్ ను ఆవిష్కరించడమైనది. ఈ సందర్భంగా ఎంఈఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ నూతన సంవత్సరములో అందరికీ శుభాలు జరగాలని ఉపాధ్యాయులు సుఖ సంతోషాలతో విద్యార్థులకు చక్కటి విద్యాభ్యాసము గావించాలని తెలియజేశారు. మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ సుఖ సంతోషాలతోఉండాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అయిన రాబర్ట్ జై శీలన్ జయశంకర్ , జిల్లా కార్యదర్శులు వెంకటేష్ ,జ్యోతి , మండల గౌరవ అధ్యక్షులు వేణుగోపాల్, ఉపాధ్యాయులు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని నిరసన దీక్ష



**కార్వేటినగరం(మేజర్‌న్యూస్) :** కార్వేటినగరం అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తల తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 19 రోజులుగా వివిధ రూపాల్లో నిరసన తెలుపుతున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో కార్వేటి నగర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు, ఏఐటీయూసీ, నాయకురాలు మమతా రాధమ్మ మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర నిర్వహించే సమయంలో అంగన్వాడీ కార్యకర్తలకు తమ సమస్యలు పరిష్కరిస్తానని చెప్పి అధికారం చేపట్టి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు తమ సమస్యలు పరిష్కరించలేం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు జీవ ,రాణి, సుగుణ, యువరాణి ,లక్ష్మీ నరసింహ, కార్వేటినగరం ఎస్ఆర్ పురం, వెదురు కుప్పం మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.

## అనుభవానికి పట్టం అభిమానానికి చుట్టం

### - జీడీ నెల్లూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే సీటు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే టికెట్టు డిప్యూటీ సీఎం నారాయణస్వామి కుటుంబానికి దక్కే అదృష్టం తప్ప ఎంతమంది ఎన్ని ఎత్తులు వేసుకుని వచ్చినా అభిమానాన్ని అదృష్టాన్ని చెరిపే శక్తి లేదు అన్నారు గ్రామ సర్పంచి సుందర్ రాజ్ ఆదాం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ అంటే అతనికి పంచప్రాణాలు రాజశేఖర్ రెడ్డి కుటుంబం అంటే నిలువెత్తు అభిమానం నారాయణస్వామి గుండెలు నిండా అందుకే మూడవసారి కూడా ఈ నియోజకవర్గంలోనే ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు జగనన్న అభివృద్ధి పథకాలు నారాయణస్వామి త్రికరణ శుద్ధి అదృష్టం ఇది తిన్నంటివాసాలు లెక్కపెట్టిన కొందరు నారాయణస్వామికి సీటు రాదని ఆనందపడుతున్న ఎదవలకు నేను ఒకటే మాట ఇస్తున్న మీరు ఎన్ని ఎత్తులు వేసినా జిత్తులు మార్చిన చిత్తుగా ఓడిపోవడం తప్పదు జీడి నెల్లూరు నియోజకవర్గ ప్రజలు నారాయణస్వామికి మూడోసారి పట్టం కట్టి మళ్లీ హోమ్ మినిస్టర్‌గా డిప్యూటీ సీఎంగా పదవి పొందే అవకాశాన్ని కల్పిస్తారు ఎన్ని పందులు కొత్తగా గుంపుగా వచ్చిన నారాయణస్వామి చిటికెన వేలు కూడా కదిలించలేరు ఇది నిజం. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వై నాట్ 175 కు మద్దత్తుగా మాజీ యస్సి కమీషన్ సభ్యుడు పాదయాత్ర



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** వై నాట్ 175 కు మద్దత్తుగా మాజీ యస్సి కమీషన్ సభ్యులు కట్టెపోగు బసవ రావు అతని అనుచరులు డేవిడ్, రాజేష్, శ్రీనాథ్, విజయ్ , మోహన్, దర్మతేజ, శేషయ్య లతో కలిసి ఇడుపులపాయనుండి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర చేస్తున్న నేపత్యంలో గత 40 రోజులుగా నంద్యాల, కర్నూలు,అనంతపురం ,మదనపల్లె మీదుగా నేడు చౌడేపల్లి కి పాదయాత్ర చేరుకున్న సందర్భముగా బస్టాండ్‌లో గల డాక్టర్ .వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భముగా మాజీ యస్సి కమీషన్ సభ్యులు కట్టెపోగు బసవ రావు మాట్లాడుతూ వై నాట్ 175 నియోజక వర్గాలలో ఎందుకు వై.కా.పా జెండా ఎగరవేయకూడదు.అంటూ కరోనా మహామ్మారి వలన ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వైద్యసేవలు అందించి ప్రజలను కాపాడిన ఘనత మన జగన్మోహన్ రెడ్డి దే అని,ఒక్కొక్క సచివాలయం లో దాదాపు 15 ఉద్యోగాలు ఇచ్చి ,దాదాపు 10మంది వాలంటీర్లను ఏర్పాటు చేసి ప్రతి కుటుంబానికి కావలసిన కనీస అవసరాలు తీర్చి యావత్ భారత దేశం లోనే సచివాలయ వ్యవస్థ,వాలంటీర్ వ్యవస్థ ఆదర్శంగా నిలపినందుకు వై నాట్ 175 అని అన్నారు.ఇంతటి ఘనత సాధించిన మన ముఖ్యమంత్రికి రాబోయే ఎన్నికల్లో 175 స్థానాలలో ఫ్యాను గుర్తుకు ఓట్లువేయించి ఆయనకు బహుమతి గా 175 నియోజక వర్గాలు ఇవ్వాలని, అందుకోసరం ఇడుపుల పాయ నుండి ఇచ్ఛాపురం వరకు 2000 కిలో మీటర్లు పాదయాత్ర చేస్తున్నానని బసవ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి యం.పి.పి గాజుల రామ్మూర్తి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్, చౌడేపల్లి సర్పంచ్ వరుణ్, యస్సి సెల్ మండలాధ్యక్షులు వి.గోవిందయ్య, ఉపసర్పంచ్ అల్తాఫ్, జంగాల పల్లి వెంకట్రమణ, బ్యాంకు రెడ్డెప్ప, పొదలపల్లి రమణ, గుండ్లూరు కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాదయాత్రను చౌడేపల్లి నుండి సోమల వైపు సాగనంపారు.

## యస్సి కమీషన్ మాజీ సభ్యుడు అంబేద్కర్ భవనం సందర్శన



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం లోని అంబేద్కర్ భవనాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యస్సి కమీషన్ మాజీ సభ్యులు కట్టెపోగు బసవరావు సందర్శించారు.ఈ సందర్భముగా చౌడేపల్లి మండల యస్సి నాయకులు ఆయనకు దుశ్సాలువతో సత్కరించారు.ఈ సందర్భముగా బసవ రావు మాట్లాడుతూ మండలంలో ఇలాంటి భవనం ఉండటం వలన మన యస్సిలు ఏదైనా సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నా,ఏదైనా కార్యక్రమాలు చేసుకోవాలన్నా ఉపయోగపడుతుందని కట్టెపోగు బసవ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు రెడ్డెప్ప,ఉత్తరాది హరిప్రసాద్, పొదలపల్లి రమణ, యస్సి సెల్ అధ్యక్షులు గోవిందయ్య,గుండ్లూరు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్వేటినగరం చెందిన ఉపాధ్యాయులు పద్మ, సంధ్య, మీనా, శ్యామల, ఇంద్ర వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం, శనివారం భక్తులు ప్రజలు వారింట్లో జరిగే శుభకార్యాలు పుట్టినరోజు, పెళ్లిరోజు ఇలాంటి కార్యక్రమాలకు ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేసే అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తపెన్షన్ల పంపిణీ పై అవగాహన కార్యక్రమం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం లోని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, యం.పి.టి.సి లకు, కన్వీనర్లకు వాలంటీర్లకు కొత్త పెన్షన్లు మరియు కొత్తపెన్షన్ల పంపిణీ అవగాహన శిక్షణా కార్యక్రమం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయంలో దుర్గసముద్రం, ఏ.కొత్తకోట, చారాల, చౌడేపల్లి,గడ్డం వారిపల్లి,పరికి దొన గ్రామపంచాయతీలు రేపు ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1 గంటవరకు కాటిపేరి,దిగువపల్లి,కాగతి, ఆమినిగుంట ,కొండామర్రి,పుదిపట్ల, 29 ఏ.చింతమాకుల పల్లి,వెంగళపల్లి వారికి మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించారు. కొత్తగా వచ్చిన పెన్షన్లు,పెంచిన పెన్షన్లు ఏవిధముగా పంపిణీ చేయాలో అవగాహనా కార్యక్రమం లో తెలియజేశారు.ఈ సందర్భము గా వై.కా.పా మండల అధ్యక్షులు కూరపర్తి అంజిబాబు మాట్లాడుతూ వాలంటీర్లు,గృహసారధులు నూతనంగా పెంచిన పెన్షన్లు ఇంటింటికి తిరిగి ఈ నెలనుండి 3000 రూపాయలు పెన్షన్ వస్తుందని ఇదంతా మన వై.కా.పా పార్టీ ఇస్తుందని చెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో యం.పి.డి.ఓ సుధాకర్,యం.పి.పి గాజుల రామ్మూర్తి, వైస్.యం.పి.పి. నరసింహాయాదవ్, వైస్ యం.పి.పి సుధాకర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, వై.కా.పా వాణిజ్య విభాగ సంయుక్త కార్యదర్శి మంజునాథ్, సర్పంచులు, యం.పి.టి.సి లు,పంచాయతీ కార్యదర్శులు, కన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిసి వ్యక్తిపై అధికార పార్టీ అగ్రకుల నాయకుడు దౌర్జన్యం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్) :** కార్వేటినగరం మేజర్ పంచాయతీ కుమ్మరకుంట వీధుల కాపురమున్న కోదండపాణి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన సొంత స్థలంలో అతనికి అధికారులు అండ. నా ఇంటి జాగా యందు నాకు ఎలాంటి విషయము తెలియపరచకుండా కాలువ నిర్మాణం జరిగింది. నాకు ఇతరుల ద్వారా తెలిసి అక్టోబర్ 20వ తేదీ చూసి పరిశీలించగా అక్రమంగా నిర్మించేటువంటి కాలువకి సెంట్రింగ్ పని చేయుచున్నారు అక్కడ పనిచేసినటువంటి కార్మికులను విచారించగా పనిచేసినటువంటి కాంట్రాక్టర్ నెంబర్ ఇవ్వడం జరిగినది . అతన్ని ఫోన్ ద్వారా సంప్రదించగా నా ఇష్టం నేను కడతాను నీ వల్ల ఏమవుతుందో చేసుకో అని చెప్పడం జరిగినది. ఈ విషయంపై కార్వేటి నగరం Eo ని సంప్రదించి అక్రమ నిర్మాణం గురించి తెలియపరిచాము. జగనన్నకు చెబుతాం కార్యక్రమంలో జెసి పంచాయతీ ఈవో ని పిలిచి సర్వే చేయకుండా నిర్మాణం ఎలా చేపట్టారు ఆ విషయాన్ని మీరు సర్వే చేసి తన స్థలాన్ని తనకి చూపించవలసిందిగా EOకి జారీ చేయబడినది. పై అధికారులు దీనిపై తగు చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయవలసిందిగా కోరి ప్రార్థిస్తున్నాను ఇట్లు కేఎం కోదండపాణి మొదలియార్ కింద చూపించినట్టు తేదీల్లో పలుచోట్ల, పలుమార్లు ఇబ్బంది చేయడం జరిగినది, నాపై జరిగినటువంటి దౌర్జన్యాలకు ఆధారాలు మరియు ఫోటో క్లిప్పింగులు ఉన్నాయి.

## ప్రత్యేక అలంకరణలో వన వేణుగోపాలస్వామి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి–ఆడారెడ్డిపల్లి సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాలస్వామి ఆలయంలో వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. స్వామివారికి పాలాభిషేకం వైభవంగా జరిగాయి. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం ఆంజనేయస్వామి విగ్రహానికి భక్తులు పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీడీవో



బాలింతలకు పౌష్టికాహార అందిస్తున్న ఎంపీడీవో

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** బాలింతలు, గర్భవతులు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని వెదురుకుప్పం ఎంపీడీవో ప్రేమ్ రాజ్ కుమార్ కోరారు. శనివారం మండలంలోని పచ్చికాపలం అంగన్వాడి కేంద్రంలో బాలింతలకు, గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందించారు. మహిళలు ఐరన్ లోపం లేకుండా చూసుకోవాలని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల, మహిళలు పాల్గొన్నారు.

## డ్వాక్రా సంఘాలకు ఆసరా నిధులు విడుదల



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని డ్వాక్రా సంఘాలకు నాలుగో విడత నిధులు విడుదల అయినట్లు ఏపిఎం కవిత శనివారం తెలిపారు. వెదురుకుప్పం మండలంలోని 961 సంఘాలలోని 9284 మంది సభ్యులకు తొమ్మిది కోట్ల 71 లక్ష రూపాయలు నిధులు విడుదల అయిందని ఆమె తెలిపారు. వివరాలను కార్యాలయంలో డిస్ప్లే బోర్డులో పొందుపరచడం జరిగిందన్నారు. సభ్యులు వివరాలను సరి చూసుకోవచ్చునని ఏపీఎం తెలిపారు.

# పెన్షన్ పెంపు వారోత్సవాలు విజయవంతం చేయండి

## - గడప గడప కార్యక్రమంను ఆదరించండి - ఎంపీపీ హేమెంద్రకుమార్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**
వైఎస్ జగన్మోహన్ రెడ్డి జనవరి నెల నుంచి రాష్ట్రంలో వైయస్సార్ పెన్షన్ కానుక 3000 రూపాయలకు పెంచుతున్న తరుణంలో వారం రోజులు పాటు జరుగనున్న పెన్షన్ వారోత్సవాలను విజయవంతం చేయాలని చంద్రగిరి ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి అన్నారు. చంద్రగిరి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బాలాజీ నాయక్ అధ్యక్షతన అధికారులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరిలో ఈనెల రెండవ తేదీ నుంచి ఎనిమిదో తేదీ వరకు ప్రతి గ్రామంలో పెన్షన్ వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. పెన్షన్ తీసుకున్న ప్రతి ఒక్కరు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో



తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన తెలియజేశారు. అధికారులు ఎవరైనా పెన్షన్ వారోత్సవాలకు డుమ్మా కొడితే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. చంద్రగిరి పట్టణంలో జనవరి మూడో తేదీ నుంచి మన ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సోదరుడు యువ నాయకుడు హర్షిత్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి వివరించాలని, ఇందుకోసం సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. చంద్రగిరి పట్టణంలో ఎలాంటి సమస్యలు వచ్చినా అక్కడే పరిష్కరించేందుకు అధికారులు సమయత్తంగా ఉండాలన్నారు. సమస్యల పరిష్కారంలో చదవచోపకపోతే అధికారులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈరెండు కార్యక్రమాలు విజయవంతనికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పిటిసి యుగంధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దెయ్యాల మాధవరెడ్డి, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, చంద్రగిరి టౌన్ ప్రెసిడెంట్ పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, చంద్రగిరి పంచాయతీ కార్యదర్శి మహేశ్వరయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

### శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో
## నిత్యం అన్నదానం

**రామచంద్రాపురం, మేజర్ న్యూస్**



వడమాల పేట మండలం లోని అప్పలాయకుంట లో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీ 700 మంది భక్తులకు నిత్యం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధం ఆలయమైన అప్పలాయ గుంట వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీ ఆధ్వర్యంలో స్వామివారి దర్శనం వచ్చే భక్తులకు దర్శనం అనంతరం భక్తులు ఆకలితో తిరిగి వెళ్ళకుండా సదుద్దేశంతో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సొంత నిధులతో నిరంతరం ప్రజలకు నిత్య అన్నదానం కార్యక్రమం శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు, అందులో భాగంగా ఈరోజు శనివారం రోజున 700 మంది భక్తులకు అన్నదానం చేయడం జరిగిందని స్వామీజీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతాప్ స్వామీ మాట్లాడుతూ ప్రతిరోజు మధ్యాహ్నం 11 గంటల 30 నిమిషాలు నుండి మూడు గంటల వరకు భక్తులకు రుచికరమైన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్వామికి కోరారు. ఈ కార్యక్రమంలో ఏకవీర సేవ ఫౌండేషన్ సేవకులు భక్తులు ఆలయ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దామలచెరువు వారపు సంతలో అన్నదానం



**పాకాల, మేజర్‌న్యూస్:**
పాకాల మండలం దామల చెరువు పంచాయతీ పరిధిలోని వారపు సంతలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవతో ఉచితంగా అన్నదానం నిర్వహించారు. శనివారం వారపు సంతలో తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్వయంగా రైతులకు అన్నం వడ్డించారు. అన్నదాత సుఖీభవ అంటూ ఆశీర్వదించారు. అంతకుముందు కూరగాయలు విక్రయిస్తున్న రైతులకు మోహిత్ రెడ్డి వినమ్రంగా నమస్కరించారు. రైతులతో కూరగాయలు, ఆకుకూర పంటల సాగు, ఉత్పత్తి తదితర అంశాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. వారపు సంతలో గేటు ప్రక్రియను రద్దు చేయడం, ప్రతి వారం రైతులకు అన్నం అందించే పద్ధతి మాలాంటి రైతులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విషజ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:**



గ్రామాల్లో విషజ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ అన్నారు. శనివారం రొంపిచెర్ల గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దోమల అభివృద్ధి వలన మలేరియా, డెంగ్యూ, బోదకాలు, మెదడువాపు, చికెన్ గున్యా వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని దోమల అభివృద్ధిని అరికట్టాలన్నారు. జ్వరం వచ్చిన వెంటనే రక్త పరీక్ష చేసుకోవాలన్నారు. ఇళ్ల చుట్టూ ప్లాస్టిక్ కవర్లు, కొబ్బరి బోండాలు, మురికినీటి కాలువల్లో మురికినీరు నిలువ ఉంచకుండా చూసుకోవాలన్నారు. ఉచిత వైద్య శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ విద్యాసాగర్, సీహెచ్‌ఓ కాంతమ్మ, మండల ఆరోగ్య విద్యాధికారిని రాజేశ్వరి, సూపర్వైజర్ పంకజ, ఎమ్ ఎల్ హెచ్ పీ లు గీతాశ్రీ, ఆరోగ్య కార్యకర్త వెంకటేశ్వరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గడపగడప కార్యక్రమం విజయవంతం చేయండి

### - కొటాల చంద్రశేఖర్ రెడ్డి, పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి పిలుపు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి పట్టణంలో జనవరి మూడో తేదీ నుంచి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన తనయుడు యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు విజయవంతం చేయాలని మండల కన్వీనర్ కొట్టాల చంద్రశేఖర్ రెడ్డి, చంద్రగిరి పట్టణ పార్టీ కన్వీనర్ పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. చంద్రగిరి డివిజన్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం పట్టణ అధ్యక్షులు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రతి ఇంటికి వెళ్లి హర్షిత్ రెడ్డి ప్రభుత్వం అందించిన సంక్షేమ కార్యక్రమాలను, తుడా ఆధ్వర్యంలో చంద్రగిరి పట్టణంలో చేసిన అభివృద్ధిని వివరిస్తారని ఈ కార్యక్రమంలో నాయకులు విరివిగా పాల్గొనాలన్నారు. చంద్రగిరి పట్టణంలో దాదాపు 20 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని ఈ అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత నాయకులు పై ఉందన్నారు. హర్షిత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఐదు ఎంపీటీసీ సెగ్మెంట్లలో రెండు రోజులు ఒక సెగ్మెంట్లో పర్యటించి ప్రజలను కలుసుకుంటారన్నారు. ప్రజలు చెప్పే సమస్యలను అక్కడే పరిష్కరించేందుకు అధికారులు చొరవ తీసుకుంటున్న నేపథ్యంలో నాయకులు సైతం సమస్యలపై సరైన పరిష్కారం చూపేందుకు సలహాలు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ముందుగానే ఆ వార్డు వార్డు మెంబరు, ఎంపీటీసీ సచివాలయ సిబ్బందితో కలిసి ఎలాంటి సమస్యలు ఉన్నాయో గుర్తించాలని తెలిపారు. వాటికి పరిష్కారం ఏ విధంగా చేయవచ్చునో తెలియజేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి, జడ్పిటిసి యుగంధర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దయ్యాల మాధవరెడ్డి బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి ఔరంగజేబు డివిజన్ అధ్యక్షులు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ నగిరి చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు మస్తాన్ చేగు గోవర్ధన్ గుప్తా కోటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బెదిరింపులు, దౌర్జన్యాలు, అవినీతి, అక్రమాలు....!!

### - వ్యవస్థలను అడ్డంపెట్టుకుని ఇష్టారాజ్యంగా పాలన..!!
### - సంక్షేమం, అభివృద్ధి "పులివర్తి నాని"తోనే సాధ్యం...!!
### - బిబిబిటీడీపీ మహిళా నేత "పులివర్తి సుధారెడ్డి"

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**
చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కనుసన్నల్లో దౌర్జన్యాలు, అవినీతి, అక్రమాలు, అక్రమ కేసులకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి, తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని " బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా శనివారం చంద్రగిరి పట్టణం, విజయనగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

వ్యవస్థలను అడ్డంపెట్టుకుని ఇష్టారాజ్యంగా పాలన..

పాలనలో వ్యవస్థలను అడ్డం పెట్టుకొని టీడీపీ ఓటు బ్యాంకును దెబ్బతీసే విధంగా పార్టీ సానుభూతిపరుల ఓట్లను అనైతికంగా తొలగిస్తున్నారు. ఎన్నికల కమిషన్ సూచనల మేరకు పనిచేయాల్సిన అధికారులు ఎమ్మెల్యే చెవిరెడ్డి చెప్పిందే చట్టంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఆధారాలతో సహా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని ఖచ్చితంగా చర్యలు తీసుకుంటారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

సంక్షేమం, అభివృద్ధి "పులివర్తి నాని"తోనే సాధ్యం..

ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా నిత్యం ప్రజా సమస్యలపై గళమెత్తుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తోనే సంక్షేమం, అభివృద్ధి రెండు సాధ్యమని పులివర్తి సుధారెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రభుత్వ పాలనలో సామాన్యులు సంతోషంగా బతికే పరిస్థితి లేదన్నారు. మినీ మేనిఫెస్టో ద్వారా ఒక్కో కుటుంబానికి ఏటా రూ.1.22 లక్షలు ఆర్థికసాయం అందుతుందని అంతేకాదు అదనంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కలుగుతుందని చెప్పారు.రాష్ట్ర సంపద పెంచాలన్న, పేదలకు పంచాలన్నా చంద్రబాబుతోనే సాధ్యం అని స్పష్టం చేశారు. చంద్రగిరిలో శాంతిభద్రతలు కరవయ్యాయని అన్నారు . ఎన్ని కుట్రలు చేసినా ఈసారి చంద్రగిరిలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరడం ఖాయమని పులివర్తి సుధారెడ్డి స్పష్టం చేశారు.

## విజయ నగర్ కాలనీ నందు
## మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని కార్యక్రమం

### - చంద్రగిరి ఎమ్మెల్యేగా పులివర్తి నాని గెలిపించండి
### - మార్పు కొరకు పులివర్తి నానికి ఓటు వేయండి...
### - చంద్రగిరి పంచాయతీ అభివృద్ధికి సహకరించండి...
### - "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని", "బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం... - ప్రచారంలో పులివర్తి సుధా రెడ్డి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**
చంద్రగిరి మండలం, చంద్రగిరి పంచాయతీ, విజయ్ నగర్ కాలనీ వినాయక స్వామి గుడి నందు మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని ప్రచారాన్ని పులివర్తి సుధా రెడ్డి ప్రారంభించారు. ముందుగా పులివర్తి సుధా రెడ్డి గారికి మహిళలు హారతులు బట్టి ఘనంగా స్వాగతం పలికారు. వినాయక గుడిలో పూజలు చేసిన అనంతరం సుధా రెడ్డి ఇంటి ఇంటికి వెళ్లి ఆత్మీయ పలకరింపుతో "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" "బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాలతో కరపత్రాలు పంచుతూ సమస్యలను తెలుసుకుంటూ... భరోసా కల్పిస్తూ... ముందుకు సాగుతున్నారు.

## భక్తులు సౌకర్యాలు కోసం షెడ్డు, టాయిలెట్లు నిర్మాణ పనులు పరిశీలన



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** దక్షిణ కైలాసమైన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం వేలాది మంది స్వామి అమ్మవార్లు దర్శనార్థం విచ్చేస్తున్న భక్తులకు విడిది కోసం ఏర్పాటు చేస్తున్న షెడ్డు, టాయిలెట్ పనులను ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకి నిత్యం స్వామి అమ్మవార్ల దర్శనార్థం కోసం విచ్చేస్తున్న భక్తుల సౌక్యార్థ కోసం పాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థలంలో 120ఐ60 45 లక్షలతో షెడ్డు నిర్మాణ పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. అదేవిధంగా ఈ షెడ్ పనులు కూడా రాబోయే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లోగా పూర్తిచేసే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మరియు శ్రీరాముల వారి మందిరం ఎదురుగా సుమారు 10 లక్షలతో 23 టాయిలెట్లు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. ఈ పనులను కూడా వీలైతే త్వరలో నాణ్యత పరిమాణాలుతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఏఈ శివ కిషోర్ , వర్క్ ఇన్స్పెక్టర్ బాలాజీ,, ప్రతాప్, సపతి కుమార్, దేవస్థానం సిబ్బంది చైర్మన్ సిసి సుదర్శన్ రెడ్డి, పసుపులేటి కామేశ్వరరావు, కాంట్రాక్టర్స్ గుమ్మడి బాలకృష్ణయ్య, హరి తదితరులు పాల్గొన్నారు.

## సిపాయి భరోసా సరుకులు పంపిణీ



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** సిపాయి భరోసా కార్యక్రమం శనివారం శ్రీకాళహస్తి మండలం జింగిలపాళ్యం గ్రామంలో స్వర్గస్తులైన దుర్గమ్మ కుటుంబాన్ని డాక్టర్ ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం ఆమె భర్త ఢిల్లికి సిపాయి భరోసా కింద 40 నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, డాక్టర్ బాబు, రత్నం రెడ్డి, వసంత రామ రెడ్డి, కిరణ్, ఆదిరెడ్డి, ముని కుమార్, వినోద్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**- డి ఎస్పీ శ్రీనివాస మూర్తి**



**చిత్తూరు అర్బన్, మేజర్న్యూస్:** నూతన సంవత్సరం వేడుకలలో బాగంగా డిసెంబర్ 31వ తేది రాత్రి పది గంటల వరకు బార్లు హెూటళ్ళు ఉంచాలని నిబంధనలు అతిక్రమించిన యాజమాన్యం పై చర్యలు తప్పవని డీఎస్పీ శ్రీనివాసమూర్తి తెలిపారు. శనివారం ఆయన చాంబర్లో నిర్వహించిన మీడియా సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ డిసెంబర్ 31 వ తేదీ వేడుకలను ఆనందోత్సవాలతో ప్రజలు జరుపుకోవాలని శాంతి భద్రతలకు ఎటువంటి భంగం వాటిల్లకుండా వ్యవహరించాలని రాత్రి పది గంటల తరువాత ప్రజల గుంపులుగా తిరుగుతూ గాని ఒకే ప్రదేశంలో ఉండడం కాని చేయకూడదని రాత్రి వాహనాల తనిఖీలు ఉంటుందని మద్యం సేవించడం గాని ముగ్గురు వ్యక్తులు ప్రయాణించడం గాని చేస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన నూతన సంవత్సరం సందర్భంగా ఎటువంటి కేక్ కటింగ్ కార్యక్రమాలు వీధులలో లేదా రోడ్లపై చేయరాదని రాత్రి 10 గంటల పైన బార్స్, హెూటల్స్, రెస్టారెంట్లు టీ అంగళ్లు మూసివేయాలని ఎటువంటి ఎంటర్టైన్మెంట్ కార్యక్రమాలు పబ్లిక్, ప్రైవేట్ ప్రదేశాలలో నడుపుటకు అనుమతి లేదన్నారు. బ్లూ కోట్, రక్షక్ టీం రాత్రిళ్ళు గస్తీ నిర్వహిస్తామని తెలియజేసారు. ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు తీసి అధిక శబ్దాలతో రోడ్లపైకి వచ్చిన వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

## మోదీ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్ళడం కోసమే వికసిత్ సంకల్ప యాత్ర

**- కేంద్ర సంక్షేమ పథకాల ఫలాలు ప్రజలందరు సద్వినియోగం చేసుకోండి**

**- బిజెపి నేత కోలా ఆనంద్ కుమార్**



**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి సూచనలు ప్రకారం వికసిత్ భారత్ సంకల్ప బస్ యాత్ర శ్రీకాళహస్తి అసెంబ్లీ నందు జరుగుతున్న కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ ప్రతి పంచాయతీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ ప్రజలు వికాసమే దేశ వికాసమనే నినాదంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంకల్ప కృషితో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రేణిగుంట మండలంలో గల తుకివాకం, ఎల్లమండ్యం, ఏర్పేడు మండలంలో కొత్త వీరాపురం, మోదుగుల పాలెం, శ్రీకాళహస్తి రూరల్ మండలంలో ఎంపేడు, పాతగుంట పంచాయతీలలో ఘనంగా వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. నరేంద్ర మోడీ నిరుపేద కుటుంబంలో జన్మించి వారు చిన్నతనంలో అనేక రకములైన కష్టాలు అనుభవించి, ఈ రోజు దేశ ప్రధానమంత్రిగా ప్రజల అభివృద్ధి, సంక్షేమం, ఆరోగ్యం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, వాటి ఫలాలు అందరు అనుభవించాలని మోదీ సంకల్పం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి సూరిపాకుల సుబ్రమణ్యం, సభ్యులు కండ్రిగ ఉమ, జిల్లా సెక్రెటరీ, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పెనుబాల చంద్రశేఖర్, బి.డి. బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు ధర్మారెడ్డి బొబ్బిలి రెడ్డి, కునాటి నాగరాజు, జీపాలెం కృష్ణా రెడ్డి, జీపాలెం తేజో వతి కుప్ప ప్రసాద్, మెండు బాలగురవయ్య, వేదం కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిలు ఆర్కాడు వంశీ, పోలి సత్యనారాయణ, ఆవుల రాజశేఖర రెడ్డి, సర్పంచ్ భువనమ్మ, ఈఓ పి ఆర్ డి.లు మేకల వెంకటరత్నమ్మ, రమణ కుమార్, పంచాయతీ సెక్రెటరీలు వెంకట రత్నం, శంకరయ్య, ఓబీసీమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ వి రమణ, పగడాల ప్రతాప్, కోట వెంకటేష్, కాశీ రాజనేల, చిత్తికాటు బాలాజీ, వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు, లబ్ధిదారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 19వ తారీకు చేరుకున్న అంగన్వాడి నిరవధిక సమ్మె

**-మద్దతు పలికిన జనసేన నాయకులు**

**పలమనేరు, మేజర్న్యూస్:** అంగన్వాడీ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు తమ డిమాండ్లను పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె కొనసాగింపు శనివారానికి 19 రోజులకు చేరుకుంది వీరికి జిల్లా జనసేన నాయకులు మద్దతు పలికారు, ఈ సందర్భంగా పలమనేరు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయ ఎదురుగా జరుగుతున్న అంగనవాడి రిలే దీక్ష వద్దకు చేరుకొని వారికి తమ సంపూర్ణ మద్దతును పలుకుతూ నాయకురాలు చైతన్య ఆదికేశవులు మాట్లాడుతూ.... అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సంఘం న్యాయమైనదే వారి డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలి నేను తో సంపూర్ణ మద్దతుతో ప్రభుత్వపాలన స్తంభింప చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో తలపెట్టిన నిరవధిక సమ్మె అంగనవాళ్లకు న్యాయం చేస్తుందని భావిస్తున్నప్పటికీ నేటికి 19 రోజులు అవుతున్న ఖాతరు చేయని పరిస్థితిలో ప్రభుత్వము ఉందని, ప్రభుత్వం మొండివైఖరి వేడాలని ఆమె కోరారు, పర్మినెంట్ ఉద్యోగులుగా, 26000 జీతము, గ్రాట్యుటీ, ఐదు లక్షల పదవి విరమణ, ఆయనకు మూడు లక్షలు, వయో పరిమితి 62 సంవత్సరములు గారేడుతో కూడిన డిమాండ్ పరిష్కరించాలని ఇది ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్ర నాయకులతో కలిసి చర్చించి అంగన్వాడీలకు సపోర్టుగా నిలిచి ప్రభుత్వాన్ని పైన ఒత్తిడి తెస్తామని హామీ ఇచ్చారు. అయితే ఈ నిరవధిక సమయంలో రాష్ట్రంలో ఇప్పటివరకు అంగన్వాడి కార్యకర్తలు సుమారు నలుగురు మంది మృతి చెందారు వారికి ప్రభుత్వ పరంగా వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగము, పది లక్షలు పరిహారం ప్రభుత్వం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు, పూలచేతు చంద్ర, దిలీప్, అనుబంధ సంఘ,నాయకులు శాంతమ్మ, వెంకటరత్నమ్మ భారతి జ్యోతి సరస్వతి అనసూయ లత ధనమ్మ సుబ్బమ్మ లక్ష్మి అంజలి వి సావిత్రి వి జోష్నా అంగనవాడి వర్కర్స్ ఇతరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీని ఆదరించండి

**- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురవారెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం తొమ్మిదవ క్లస్టర్లో కాట్ర కాయలగుంటలో 202 బూతు నందు బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమం ప్రారంభించి ప్రజలను కలిసి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ గ్యారెంటీ బాబు షూరిటీ అనే కార్యక్రమం ద్వారా మినీ మేనిఫెస్టో లో పొందుపరిచిన మహాశక్తి పథకం ద్వారా మహిళలకు జరిగే లబ్ధిని యువతకు యువగళం నిరుద్యోగ భృతి రైతాంగానికి అన్నదాత పథకం బీసీలు కొరకు ప్రత్యేక రక్షణ చట్టం తదితర అంశాలను చంద్రబాబు నాయుడు ప్రజలు కోసం ఈ సూపర్ సిక్స్ పథకాలను తీసుకురావడం జరిగిందని వివరించారు, చంద్రబాబునాయుడు అభివృద్ధిని సంక్షేమాన్ని సమపాళ్లలో ప్రజలకు అందించడం జరిగింది, గ్రామంలో పెద్ద ఎత్తున యువత మహిళలు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ రిజిస్ట్రేషన్ ఉత్సాహంగా చేయించుకున్నారు గతంలో చంద్రబాబు నాయుడు పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంబంధించిన కార్యక్రమాలను అభివృద్ధిని చేసిన ఘనత చంద్రబాబు అన్నారు, రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డితో పాటు యూనిట్ ఇంచార్జ్ ఎస్ చంద్రశేఖర్ నాయుడు. మాజీ సర్పంచ్ రాఘవేంద్రరావు, పార్టీ నాయకులు దళిత నాయకుడు సుబ్రహ్మణ్యం, నాయకులు భాస్కర్ నాయుడు, శ్రీపతి సురేష్ నాయుడు, రామయ్య, రవి, వేణు, మురళి, గురవయ్య, దేవా వెంకటరామయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎస్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింద మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు, నారాయణవనం, కెవిబి పురం

సూర్య



## కుటుంబం ఆరోగ్యం మహిళల లక్ష్యం కావాలి : డీన్ ఆచార్య కే అనురాధ



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

కుటుంబం ఆరోగ్యమే లక్ష్యంగా ప్రతి కుటుంబంలో మహిళలు తన కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య కే.అనురాధ పిలుపుని చ్చారు. ఉమెన్ స్టడీస్, న్యాయవిభాగం, నేషనల్ కమిషన్ ఫర్ వుమెన్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని సవేరా అతిధి గృహంలో రెండు రోజులపాటు నిర్వహించిన సదస్సు శనివారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మహిళలు శారీరకంగా ఆరోగ్య వంతంగా ఉంటే మానసికంగా కూడా బలంగా దృఢంగా సిద్ధమవుచ్చని పేర్కొన్నారు. మహిళలు మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే శారీరక ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మహిళా సాధికారత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను ప్రవేశపెట్టాయని వెల్లడించారు. మహిళలు కుటుంబం లో తరచూ వచ్చే సమస్యలను ఎదుర్కొనేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారన్నారు. ప్రతి కుటుంబంలో మహిళ ఇంటి పని, ఉద్యోగ బాధ్యతలు, పిల్లల ఆరోగ్యం అంశాలపై అన్నిటిని ఎలాంటి ఒత్తిడిలో నైనా పని చేసే సామర్థ్యం కలిగి ఉంటుందన్నారు. మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ వహించి ఆర్థిక అంశాల పైన కూడా దృష్టి సారిం చాలన్నారు. మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. కుటుంబంలో ఎదురయ్యే సమస్యలపై ధైర్యంగా పిల్లలకు భరోసానిచ్చేది ఆ కుటుంబంలోని తల్లి పాత్రలోని మహిళ మాత్రమే అన్నారు. సదస్సు లో పేపర్లు సమర్పించిన పరిశోధకులకు విద్యార్థు లకు డీన్ ఆధ్వర్యంలో సదస్సు కన్వీనర్లు సదస్సు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సదస్సు కన్వీనర్లు డాక్టర్ నీరజ, డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, డాక్టర్ శ్రీరజిని, ఆచార్య సుజా తమ్మ, ఆచార్య శారద, ఆచార్య సావిత్రి, ఆచార్య సీతాకుమారి, ఆచార్య ఆముదవల్లి, ఆచార్య నిర్మల, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త కనకదాసు జయంతిని నిర్వహిస్తాం

**మూడవసారి కురబ సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాసులు ఎంపిక**



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ, కురుమ, కురవ సంఘం అధ్యక్షుడిగా జబ్బల శ్రీనివాసులు మూడవ సారి ఎన్నికయ్యారని జిల్లా అధ్యక్షులు మంగిరి రెడ్డప్ప తెలిపారు. శనివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు మాట్లాడుతూ ఈనెల 26న మదనపల్లిలో 536వ భక్త కనకదాసు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి భవిష్యత్తు కార్యచరణపై సంఘం నాయకులతో కలిసి చర్చించామన్నారు. ఏ రాజకీయ పార్టీ అయితే కురుబలకు జనాభా దామాషా ప్రకారం పదవులు ఇస్తుందో వారికే మద్దతు తెలుపుతామన్నారు. 2019 తరువాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కురుబలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఎమ్మెల్యే, ఎంపీ, మినిస్టర్ స్థానిక సంస్థల్లో కూడా ప్రధాన్యమిచ్చారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కురుబ సామాజిక వర్గానికి సంబంధించిన వారిలో రాజకీయ చైతన్యం కల్పించడానికి కుప్పం నుండి కర్నూలు, ఒంగోలు నుండి గోదావరి జిల్లాల పరిధిలో కురుబ, కురుమ, కురువ నాయకులతో కలిసి రాజకీయ చైతన్య యాత్రను నిర్వహించనున్నామన్నారు. తిరుపతిలో కురుబకుల సంక్షేమ భవనానికి 5 ఎకరాల స్థలం, ఐదు కోట్ల నిధులను మంజూరు చేయాలని ఇప్పటికే ప్రభుత్వానికి వినతి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా మూడోసారి ఎన్నికైన జబ్బల శ్రీనివాసులను తిరుపతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ వివరాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్డి కుమార్, రాష్ట్ర యువత వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లూరు శ్రీనివాసులు, గుడి ఆదినారాయణ, రుయా మల్లి, రవీంద్ర పాల్గొన్నారు.

# యూటిఎఫ్ క్యాలెండరు ఆవిష్కరణ

**వరదయ్యపాలెం,మేజర్ న్యూస్.**



వరదయ్యపాలెం నందు 2024 సంవత్సరపు యూటియఫ్ డైరీ,క్యాలెండర్, ను ఎంఈఓ లు సరస్వతీ,గున్నయ్య,ప్రధానోపాధ్యాయులు రమణయ్య ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి శశికుమార్, సురేష్ భగవాన్,రాజమోహన్ బాబు,ఋష్యేంద్రబాబు,కొండలరావు, మునిరాజ, సూర్యనా రాయణ,రూపస్,రామారావు,సునీల్,కస్తూరయ్య,తిరుపతి నాయుడు,భాస్కర్,తాత బాబు,హిమంత్ రావు,శ్రీనివాసరావు,కృష్ణమూర్తి,మేఘవళ్ళి, శివారెడ్డి,అప్పారావు, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుడికి మద్దతుగా ఆప్ విస్తృత ప్రచారం




**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

ప్రతి సామాన్యుడికి మద్దతుగా నిలిచేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ విస్తృత ప్రచారం చేపడుతున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు మీరు గట్టు నగేష్ తెలిపారు. అసెంబ్లీ కన్వీనర్ బొ%శీ%తల రాజేష్ రాయల్ ఆధ్వర్యంలో జరుగుతున్న సామాన్యుడి శంఖారావం ప్రజా చైతన్య యాత్ర 4వ వార్డులో జండా ఊపి ప్రారంభించారు. ప్రచారంలో భాగంగారేణిగుంట బ్లిస్ హోటల్, తిరుచానూరు రోడ్, జయ నగర్, పద్మావతి పురం, శ్రీనివాసపురం ప్రాంతాలలో ఐదో రోజు శనివారం సామాన్యుడి శంఖారావం ప్రజా చైతన్యాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు కె. చంద్రబాబు జిల్లా అధ్యక్షులు పార్లమెంట్ కోఆర్డినేటర్ నీరు గట్టు నగేష్ పాల్గొని మాట్లాడారు.ప్రతి సామాన్యుడి మద్దతు ఆమ్ ఆద్మీ పార్టీకే ఉన్నదని పార్టీ చేపట్టిన సామాన్యుడి శంఖారావం ప్రజా చైతన్య యాత్రలో ప్రజల స్వచ్ఛందంగా పార్టీలో సభ్యత్వం తీసుకుంటున్నారని తెలియజేశారు. నాలుగో వార్డులో పలు సమస్యలను అధ్యయనం చేశారు. వర్షపు నీరు వస్తే డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నదని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చొరవ తీసుకొని డ్రైనేజీ వ్యవస్థను ప్రతిష్ఠ పరిచి రోడ్ల పైకి మురుగు నీరు రాకుండ చూడాలని తెలిపారు. ఢిల్లీలో అరవింద్ నాయకత్వంలో ప్రజలకు ఉచిత విద్యా ,వైద్యం, మౌలిక వసతులు, సగం ధరకే విద్యుత్ ఛార్జీలు, ఉచిత త్రాగునీరు, మహిళలకు భద్రత కార్మికులకు ఉచిత ప్రయాణ సౌకర్యం వంటి ఎన్నో పథకాలను సామాన్యులకు చేరువ చేస్తున్నారని అదే తరహాలో రానున్న పార్లమెంటు ,అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ చీపురు ను గుర్తుకు మద్దతు పలికి ఓటువేసి ఆప్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మహేష్ బాబు,యువజన నాయకులు అహ్మద్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు షేక్ మహమ్మద్ చాంద్షాహి పాల్గొన్నారు.



## నేడు కూడా వడ్డీ లేకుండా ఆస్తి పన్ను చెల్లించవచ్చు : కమిషనర్ హరిత

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

2023-24 రెండో అర్ధ సంవత్సరానికి సంబంధించి వడ్డీ లేకుండా పన్ను చెల్లింపుకి నేడు 31వ తేది ఆదివారం చివరి రోజు అని, కౌంటర్లు పని చేస్తాయని, ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేకంగా పన్ను చెల్లించడానికి నాలుగు ప్రత్యేక క్యాష్ కౌంటర్లు ఏర్పాటు చేశామని కమిషనర్ తెలిపారు. అలాగే డిసెంబర్ 31 ఆదివారం చివరి రోజు కనుక సెలవు రోజు అయినప్పటికీ క్యాష్ కౌంటర్లు యధావిధిగా పని చేస్తాయన్నారు. కావున నగర పాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలం పన్ను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు. పన్ను చెల్లింపుదార్లకు అనుకూలంగా క్యాష్ కౌంటర్లు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పని చేస్తాయని తెలిపారు.

# వృత్తిని గౌరవించి క్రమశిక్షణతో విధులు చేపట్టాలి

**క్షేత్ర స్థాయిలో పోలీసులకు దీటుగా పని చేసే భాద్యతగా మెలగాలి**

**సౌత్ రీజనల్ హెూంగార్డ్స్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్**

**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్**



వృత్తిని గౌరవంగా భావించి క్రమశిక్షణతో హెూంగార్ల విధులు నిర్వహించాలని సౌత్ రీజనల్ హెూంగార్డ్స్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు సౌత్ రీజనల్ హెూంగార్డ్స్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ స్థానిక పెరేడ్ మైదానంలో శనివారం జిల్లా హెూంగార్డులకు దర్బారు సమావేశం నిర్వహించారు. హెూంగార్డ్స్ కమాండెంట్ యస్.పి మాట్లాడుతూ యూనిఫాం సేవ చేయడం దేవుడు ఇచ్చిన వరం మనలాగా కావాలని చాలామంది ఎదురుచూస్తున్నారు. యూనిఫాం అనేది ఒక భాద్యత మనలో ఉన్న హెూదాలు అన్ని మనలోని భాద్యతను గుర్తు చేస్తాయన్నారు. పోలీస్ శాఖకు ఎవరు మంచి సేవలు చేస్తే వారికి గుర్తింపు వస్తుంది, కావున తమ విధులను గౌరవించి క్రమశిక్షణతో నిర్వర్తించాలన్నారు. ఒక వ్యక్తికి మంచి పేరు ఎలా వస్తుందంటే అతను చేసే మంచి పనులు, అతడి నడవడిక మీద ఆధారపడుతుందిఅని, మనకు చాలా మంది రకరకాల విభాగాలు కోర్టు విధులు, ట్రాఫిక్ విధులు, రికార్డుల నిర్వహణ, కంప్యూటర్ పనులు, కంట్రోల్ రూం విధులు, ఇతర విధులను సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారు. పనిలో ఎవరైతే నైపుణ్యం చూపిస్తారో వారికి హెూదాలతో సంబందం లేదు, వారి విలువ తనంతట అదే పెరుగుతుంది. ఇది గమనించి ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలన్నారు. హెూంగార్డులు పోలీసు శాఖలో అంతర్భాగం, పోలీసులతో పాటు నిరంతరం తమ సేవలు అందిస్తున్నారు. వివిధ బందోబస్త్ విధుల్లో కూడా వారు తమ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహించాలన్నారు. క్రమశిక్షణ తప్పితే శాఖా పరమైన చర్యలు కూడా తప్పవు అని, అదే సమయంలో జిల్లా ఎస్పి పి.పరమేశ్వర రెడ్డి పోలీసులతో సమానంగా హెూం గార్డ్ ల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. విధుల్లో ఉన్నప్పుడు లేదా విధులు లేని సమయంలో పోలీసు శాఖ ప్రతిష్టకు భంగం కలిగే విధంగా ప్రవర్తించవద్దు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పనిచేస్తూ ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాన్ని సక్రమంగా కాపాడుకోవాలన్నారు. ఆరోగ్యకరంగా ఉంటేనే ఏదైనా చేయగలుగుతాం. రాబోయే నూతన సంవత్సరంలో కుటుంబ సభ్యులతో సమయాన్ని పంచుకొని ఆనందంగా గడపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డ్స్ డి.యస్.పి చిరంజీవి, హెూంగార్డ్స్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఇంచార్జీలు హెూంగార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైలు కిందపడి మహిళ మృతి

**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్**



రైలు ఎక్కే క్రమంలో క్రిందపడి మృతి చెందిన సంఘటన శనివారం ఒకటో నెంబర్ ప్లాట్ఫారంపై చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. పొద్దుటూరు పట్టణంలోని బొల్లవరం కు చెందిన ఒక కుటుంబ సభ్యులు భర్త ఇరువురి పిల్లలు కలిసి తిరుమల కు చేరుకొని దర్శనానంతరం రైల్వే స్టేషన్ కు చేరుకున్నారు. పొద్దుటూరు కు వెళ్లేందుకు కదిలే రైలు ఎక్కే ప్రయత్నంలో ఒకటో నెంబర్ ప్లాట్ఫారంపై ట్రైన్ కిందపడి భంగా భవాని 47 అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటన రైల్వే స్టేషన్ లో అందరూ చూస్తున్న సమయంలో చోటు చేసుకోవడంతో ఒక్కసారిగా ప్రయాణికులు అందరూ దిగ్భ్రాంతికి లోనయ్యారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు మృతి దేహాన్ని అప్పజెప్పారు.

# 2023లోను జోరుగా
# శ్రీసిటీ ప్రగతి ప్రస్థానం
## - రూ.9 వేల కోట్ల కొత్త పెట్టుబడులు, 21,500 ఉద్యోగాల సృష్టి

**శ్రీసిటీ, మేజర్ న్యూస్.**

దేశంలో ప్రముఖ సమీకృత వ్యాపార కేంద్రంగా కీర్తి గడించిన శ్రీసిటీ, 2023 లోను జోరుగా తన ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగించింది.ప్రపంచవ్యాప్త పెట్టుబడులను ఆకర్షించే ప్రధాన ఆర్థిక వృద్ధి కేంద్రంగా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది.పలు నూతన పరిశ్రమల శంకుస్థాపన,ప్రారంభోత్సవ వేడుకలు, ప్రముఖులు,ఉన్నతస్థాయి వ్యాపార ప్రతినిధుల సందర్శనలతో సహా అనేక వినూత్న కార్యక్రమాలతో ఏడాదంతా బిజీ బిజీగా గడిపింది.శ్రీసిటీ ప్రస్థానంలో 2023 మరో ముఖ్యమైన సంవత్సరంగా అభివర్ణించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి,పారిశ్రామిక ప్రగతి పట్ల ఆనందం వ్యక్తం చేయడంతో పాటు ఇందులో భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.




**ముఖ్య ఘటనలు:**

జూలై 25న మోండెలెజ్ ప్లాంట్ విస్తరణ శంకుస్థాపన కార్యక్రమంలో ఏపీ గౌరవ ముఖ్యమంత్రి వర్చువల్ మోడ్ లో పాల్గొన్నారు. దీని పెట్టుబడి విలువ రూ.1,600 కోట్లు కాగా, 500 మందికి పైగా ఉపాధి అవకాశాలు,మరియు18,000 మందికి పైగా రైతులకు ప్రయోజనం చేకూరుస్తుంది.మార్చి 3న విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ (%+×ా%)-2023లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,ఇతర ప్రముఖుల సమక్షంలో కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ శ్రీసిటీ స్టాల్‌ను ప్రారంభించారు.ఏప్రిల్ 25న, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ,ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రి (డోనర్) జి.కిషన్ రెడ్డి శ్రీసిటీని సందర్శించారు.ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు,పెట్టుబడిదారుల-స్నేహపూర్వక వాతావరణాన్ని కొనియాడారు.మే 30న పరిశ్రమలు, మౌళిక సదుపాయాలు,పెట్టుబడి అండ్ వాణిజ్య శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్,ఆర్‌ఎస్బి ట్రాన్స్‌మిషన్ మరియు అడెలా ఎలక్ట్రికల్స్ సంస్థల కొత్త ఉత్పత్తి కేంద్రాలను ప్రారంభించారు.

నవంబర్ 23న డైకిన్ ఇండియా తన రూ.1,000 కోట్ల నూతన ప్లాంట్‌ను ప్రారంభించింది. ఇది భారతదేశంలో సంస్థ మూడవ యూనిట్ మరియు ఆగ్నేయాసియాలో అతిపెద్దది. ప్రభుత్వ 'మేక్ ఇన్ ఇండియా', ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాలకు అనుగుణంగా ఈ పరిశ్రమను నెలకొల్పింది.

**పెట్టుబడి, ఉద్యోగాల సృష్టిలో గణనీయమైన వృద్ధి:**

2023లో శ్రీసిటీ అనుసరించిన చురుకైన మార్కెటింగ్ వ్యూహాలతో పాటు ప్రతిష్టాత్మక పలు వాణిజ్య ప్రదర్శనలలో పాల్గొనడం ద్వారా గణనీయమైన దేశ విదేశీ పెట్టుబడులను ఆకర్షించింది. వైజాగ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ (జిఐఎస్)-2023లో జరిగిన పెట్టుబడి ఒప్పందాలతో సహా మొత్తంగా ఏడాదిలో రూ.9,000 కోట్ల పెట్టుబడులు,21,500 కొత్త ఉద్యోగాలకు మార్గం సుగమమైంది.

**భారతదేశపు 'కూల్ క్యాపిటల్' గా ఆవిర్భావం:**

దేశంలో ఎయిర్ కండీషనర్ తయారీ కేంద్రంగా శ్రీసిటీ ఆవిర్భవించడం ఈ ఏడాదిలో ప్రత్యేకంగా చెప్పుకోదగ్గ పరిణామం.డైకిన్,బ్లూ స్టార్, అంబర్,ఈపాక్ డ్యూరబుల్, హావెల్స్ వంటి ప్రముఖ కంపెనీలు తమ పరిశ్రమలను ఏర్పాటు చేశాయి.దేశీయ ఉత్పత్తిని పెంచి, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించాయి. అదనంగా,ఈ కంపెనీలకు వివిధ ఉప పరికరాలు సరఫరా చేసే అనుబంధ కంపెనీల రాకతో ఎయిర్ కండీషనర్ ఉత్పత్తి కేంద్రంగా శ్రీసిటీ తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది.ఇది భారతదేశం యొక్క తయారీ నైపుణ్యాన్ని బలోపేతం చేయడమే కాకుండా దేశానికి చల్లని గాలిని అందించే కూల్ క్యాపిటల్ గా మారింది.

**విశిష్ట సందర్శకులు,ప్రతినిధులు:**

రిపబ్లిక్ ఆఫ్ కొరియా,శ్రీలంక, జపాన్,యునైటెడ్ కింగ్‌డమ్,యూఎస్ఏ,మలేషియా కాన్సుల్ జనరల్స్,ఉన్నత స్థాయి అధికారుల సందర్శనలతో భవిష్యత్తులో పెట్టుబడులకు అనువైన గమ్యస్థానంగా శ్రీసిటీకి ఉన్న ప్రాధాన్యత మరోసారి స్పష్టమైంది.భారతీయ ఉక్కు వ్యాపారవేత్త,జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఛైర్మన్ సజ్జన్ జిందాల్, కేంద్ర రక్షణ మంత్రి సాంకేతిక సలహాదారు డా.సతీష్ రెడ్డి,ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు తదితరులతో పాటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన అనేక మంది ఉన్నత స్థాయి అధికారులు, వివిధ పరిశ్రమల సీఈఓలు/సిఎక్స్ఓ లు శ్రీసిటీని సందర్శించారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీ, యూనివర్శిటీ ఆఫ్ గోట్టింగెన్, జాగృతి యాత్ర ప్రతినిధులు సందర్శనకు విచ్చేసి మేక్ ఇన్ ఇండియా, ఉద్యోగ కల్పన లక్ష్యాలలో శ్రీసిటీ పాత్రను ప్రశంసించారు.

**సుస్థిరతకు పెద్దపీట:**

పర్యావరణ నిర్వహణలో శ్రీసిటీ నిబద్ధత, అమలు విధానాలు అంతర్జాతీయ ఖ్యాతి గడించింది.ఈ చర్యల్లో భాగంగా చేపట్టిన మౌళిక సదుపాయాల అభివృద్ధి,పలు వినూత్న కార్యక్రమాలకు గుర్తింపుగా 'ఇండియాస్ మోస్ట్ ఇన్నోవేటివ్ సస్టైనబిలిటీ ప్రాజెక్ట్ ఆఫ్ ది ఇయర్' అనే ప్రతిష్టాత్మక బిరుదును సంపాదించింది.ఈ గుర్తింపు పర్యావరణ వృద్ధి,స్థిరమైన అభివృద్ధి లో ప్రపంచ లీడర్ గా శ్రీసిటీ స్థానాన్ని సుస్థిరం చేసింది.

**నాయకత్వ ప్రతిభ :**

శ్రీసిటీ లోపల కాకుండా,బయట కూడా పలు కార్యక్రమాల ద్వారా శ్రీసిటీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు దక్కించుకుంది.శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.రవీంద్ర సన్నారెడ్డి నాయకత్వంలో,భారతదేశం-జపాన్ వ్యాపార సహకార కమిటీ,ఇతర అంతర్జాతీయ వేదికలపై స్థిరమైన అభివృద్ధి,సమతుల్య భవిష్యత్తు కోసం శ్రీసిటీ తన నిబద్ధతను చాటుకుంది.చెన్నైలో గ్రీన్ బిల్డింగ్ కాంగ్రెస్-2023 సదస్సు నిర్వహణలోనూ స్పాన్సర్ గా కీలక పాత్ర పోషించింది,దీని ద్వారా హరిత కార్యక్రమాల ఛాంపియన్‌గా తన ఖ్యాతిని మరింత పటిష్టం చేసింది.

**ప్రశంసలు,గుర్తింపులు:**

వ్యాపార ప్రపంచంలో తన విజయాలకు గుర్తింపుగా పలు ప్రశంసలు,అవార్డులు అందుకుంది. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డికి దక్కిన ఎకనామిక్ టైమ్స్ యొక్క 'మోస్ట్ ప్రామిసింగ్ బిజినెస్ లీడర్స్ ఆఫ్ ఆసియా' అవార్డు,ఎకనామిక్ టైమ్స్ ఎడ్జ్ యొక్క 'ఐకానిక్ బ్రాండ్ ఆఫ్ ఇండియా-2023' అవార్డు,ఎఫ్డిఐ ఇంటెలిజెన్స్ వారి 'టాప్-పెర్ఫార్మింగ్ గ్లోబల్ ఫ్రీ జోన్ ఆఫ్ ది ఇయర్ (జిఎఫ్జెడ్)' అవార్డు, బిజినెస్ వరల్డ్ ఇండియా 'మోస్ట్ ఇన్నోవేటివ్ సస్టైనబిలిటీ ప్రాజెక్ట్ ఆఫ్ ది ఇయర్' గుర్తింపు ఇందులో ముఖ్యమైనవి.వీటితో పాటు సిద్ధార్థ లాజిస్టిక్స్ ఎఫ్టీడబ్ల్యూజెడ్, బ్లూ స్టార్,ఇసుజు మోటార్స్,బెరోల్లెక్స్, విఆర్వి ఆసియా పసిఫిక్, రోటోలోక్,వాల్-మెట్ ఇంజనీరింగ్,నోవాఎయిర్,హంటర్ డగ్లస్ మొదలైన పరిశ్రమలకు వారి 'మేక్ ఇన్ ఇండియా' చొరవకు పలు రకాల గుర్తింపు దక్కాయి.

**కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్):**

శ్రీసిటీ జపనీస్ కంపెనీస్ అసోసియేషన్ (ఎస్జెసిఏ),టిహెచ్కే, హంటర్ డగ్లస్,ఐమోప్,డైకి అల్యూమినియం, కెల్లాగ్స్,ఐఎఫ్ఎఫ్, మండెలేజ్,ఇసుజు, ఎన్ఎస్ ఇన్‌స్ట్రుమెంట్స్, బెర్గెన్ పైప్ సపోర్ట్స్,ఎవర్టన్ మొదలైన పరిశ్రమలు రూ.3.6 కోట్లకు పైగా సిఎస్ఆర్ ప్రాజెక్ట్‌లు చేపట్టి,విద్య,ఆరోగ్య సంరక్షణ,సమాజ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాయి.శ్రీసిటీ ఫౌండేషన్ ద్వారా రక్తదాన శిబిరాలు,క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు నిర్వహించారు.

**ఆధ్యాత్మిక,సాంస్కృతిక నగరంగా :**

పారిశ్రామిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యకలాపాలతో ఈ ప్రాంతం సరికొత్త పరిమళాలతో విరాజిల్లింది.శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక శ్రీవాణి ద్వారా నిర్వహించిన భజనలు,కళా ప్రదర్శనలు,సాహిత్య చర్చలు,దైవీక కార్యక్రమాలు శ్రీసిటీ పరిసర ప్రజల ప్రశాంత జీవనానికి బాటలు వేశాయి.డా.సాయికృష్ణ యాచేంద్ర రచించిన 'సంగీత గేయధార',అన్నమయ్యను సంఘ సంస్కర్తగా చిత్రించే సాహిత్య-సంగీత కార్యక్రమం, ఉగాది పురస్కారాలు, శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వార్షికోత్సవం,కవయిత్రి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబపై సాహిత్య-సంగీత కార్యక్రమం,వైకుంఠ ఏకాదశి వేడుకలు,శ్రీవాణి నిర్వహించిన కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు.

మొత్తంగా 2023లో శ్రీసిటీ ప్రయాణం వేగవంతమైన వృద్ధి,ప్రపంచస్థాయి గుర్తింపు,స్థిరమైన అభివృద్ధిని సాధించింది.తన చురుకైన పనితీరుతో పలు సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ,నూతన ఆవిష్కరణలపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా సమగ్ర అభివృద్ధికి చిరునామాగా భారతదేశం మరియు ప్రపంచ ఆర్థిక ప్రగతిలో కీలక పాత్ర పోషించింది.

# కృష్ణమనాయుడు కుంట చరిత్ర తెలియజేయండి : కమిషనర్

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

చెన్నారెడ్డి కాలనీలో ఆధునికరిస్తున్న కృష్ణమనాయుడు కుంట చరిత్రను ప్రజలకు తెలిసేలా బోర్డుపై వ్రాయించి ప్రజలందరికీ తెలిసే విధంగా ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు.ఆధునికరిస్తున్న కృష్ణమనాయుడు కుంట పనులను శనివారం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చెన్నారెడ్డి కాలనీలో పూరతనమైన కృష్ణమనాయుడు కుంట దాదాపు పూర్తిగా శిధిలావస్థకు చేరుకోవడం జరిగిందని, ప్రజల విజ్ఞప్తి మేరకు కృష్ణమనాయుడు కుంట ప్రాధాన్యత మేరకు ఆధునికరించడం జరుగుతున్నదన్నారు. 1 కోటి 38 లక్షలతో పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఆధునికీకరణ పనులు చివరి దశకు చేరుకున్నాయన్నారు. కుంటలోని నీరు శుభ్రతగా వుంచాలని, ప్రహారి గోడలపై ఆధ్యాత్మిక చిత్రాలను గీయించాలని, కుంట పైన లోపలి వైపు గ్రీనరీని పెంచాలని, అనువైన చోట్ల ప్రజలు సేద తీరిందేకు అనువైన బెంచీలను ఏర్పాటు చేయించాలని మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డినీ ఆదేశించారు. ఆధునికరిస్తున్న కృష్ణమనాయుడు కుంట ప్రజలకు ఒక మంచి ఆహ్లాదకరమైన, ఆధ్యాత్మిక ప్రదేశంగా తీర్చిదిద్దాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ సూచించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, డిఈ విజయకుమార్ రెడ్డి పాల్గొన్నారు.



# వైసీపీ మునిగిపోయే నావ..
# దాన్ని ఎవరూ కాపాడలేరు

**కొత్త యేడాదిలో సైకో పాలన పోయి..సైకిల్ పాలన వస్తుంది.**

**వివేకా హత్యలో జగన్ రోజుకు ఒక మాట**

**ఇప్పుడు బాధితులపైనే కేసులు**

**వివేకా హత్య హాలీవుడ్ ను మించిన స్టోరీ**

**నాలుగున్నరేళ్లు జగన్ అందరినీ ఏడిపించాడు...ఇక జగన్ వంతు వచ్చింది**

**కుప్పం, మేజర్ న్యూస్ :-**

వైసీపీ మునిగిపోయే నావ అని, దాన్ని ఎవరూ కాపాడలేరని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విమర్శించారు. వైసీపీలోనే తిరుగుబాటు మొదలైంది....వాళ్ల ఎమ్మెల్యేలే పుట్టకొకడు వెళ్తున్నారన్నారు. నాలుగున్నరేళ్లుగా జగన్ అందరినీ ఏడిపించాడని, ఇప్పుడు జగన్ వంతు వచ్చిందన్నారు. నా కోసం కాకుండా మీ భవిష్యత్తు కోసం ఇంటికొకరు జండా పట్టుకుని బయటకు రావాలని, అడ్డుకున్నవారికి అదే జండాతో బడితపూజ చేయండని పిలుపునిచ్చారు. మూడు రోజు పర్యటనలో భాగంగా కుప్పం, మల్లనూరులో పర్యటించారు. కుప్పంలోని అన్నా క్యాంటీన్ ను సందర్శించి భోజన వితరణ చేశారు. అనంతరం మసీదులో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని, తరువాత పెద్దపులి గంగమ్మను దర్శించుకున్నారు. అనంతరం కుప్పం, మల్లనూరులో నిర్వహించిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడారు. "అన్ని వర్గాల స్పందన చూస్తున్నా...మీ స్పందనకు శిరసు వంచి నమస్కరిస్తున్నా. నన్ను కుప్పం నుండి 7 సార్లు గెలిపించారు.. మళ్లీ గెలిపించబోతున్నారు. టీడీపీ జండా తప్ప మరో జెండా తెలియని వాళ్లు కుప్పం ప్రజలు. ఒక నాయకుడిగా ఇంతకంటే నాకేం కావాలి.? మా భవిష్యత్తుకు మీరే గ్యారంటీ అంటూ పిల్లలు, యువత, ఆడబిడ్డలు కోరుతున్నారు. కుప్పంలో జరిగిన అభివృద్ధి టీడీపీ తప్ప..మరొక పార్టీ చేయలేదు. చెత్త సేకరించడానికి కంపోస్ట్ తయారు చేసే షెడ్లు కడితే..వీళ్లు వచ్చి వాటికి రంగులు వేసుకుంటున్నారు. ఇక్కడ రైతులు, యువత, ఆడబిడ్డలు, చిరువ్యాపారులు ఉన్నారు.. .ఈ ఐదేళ్లలో మీ జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా.? ఎన్నికల ముందు జాబ్ కేలండర్ అన్నాడు..ఇచ్చాడా జాబ్ కేలండర్.? మెగా డీఎస్సీ అన్నాడు..ఐదేళ్లలో ఒక్క టీచర్ నియామకమైనా చేశాడా.? విద్యా వ్యవస్థలో విప్లవం తెచ్చానని చెప్తున్నాడు..స్కూళ్లకు రంగులు వేసుకుంటే విప్లవం వచ్చినట్లా.? ఫీజు రీయింబర్స్ కు కటింగ్ లు పెట్టి, బటన్ నొక్కుతున్నాడు. అందులోనూ చిదంబర రహస్య ఉంది..సాక్షి పత్రికకు ప్రకటనల కోసమే బటన్ నొక్కుతున్నాడు. ఆసుపత్రుల్లో రోగులకు అన్నం పెట్టే పరిస్థితి కూడా ఈరోజు లేదు. ఇలాంటి దద్దమ్మ సీఎంను ఎప్పుడూ నేను చూడలేదు. ఈ ఐదేళ్లలో రాష్ట్రం ఎంతో నష్టపోయింది. 20 ఏళ్ల క్రితం నేను ఐటీకి ప్రాధాన్యం ఇచ్చాను...ఇక్కడ కూడా లక్షల్లో జీతాలు తీసుకునేవారు ఉన్నారు. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ టీడీపీ...సంపద విధ్వంసం చేసే పార్టీ వైసీపీ. మీ అందిరికీ భరోసా ఇవ్వడానికే నేను వచ్చాను. ఏం అభివృద్ధి చేయాలో ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశాను.

జగన్ తో పాటు వైసీపీ నేతలు అబద్ధాలు చెప్పడంలో దిట్ట. జగన్ మాదిరిగానే ఊరికో సైకో తయారయ్యాడు. మన కుప్పంలో రౌడీయిజం ఎప్పుడైనా ఉందా..కానీ ఇప్పడు రౌడీయిచేస్తున్నారు. 5 ఏళ్లుగా బాదుడే బాదుడు. అన్ని ధరలు విపరీతంగా పెరిగాయి. పెట్రోల్, డీజల్, విద్యుత్, బస్సు ఛార్జీలు, పన్నుల భారం పెరిగింది. మీకు ఇచ్చేది పది రూపాయలు..దోచుకునేది వంద రూపాయలు. సూపర్ సిక్స్ ద్వారా...పది రూపాయలను వంద రూపాయలు చేసే బాధ్యత తీసకుంటా. వైసీపీ ఎమ్మెల్యేలు, ఇంఛార్జ్‌లు, ఆఖరికి ఎంపీపీలు కూడా అబద్ధాలే చెప్తున్నారు. వివేకా హత్య జరిగి ఐదేళ్లు అయింది. ఇలాంటి హత్య టాలీవుడ్, బాలీవుడ్ లో కూడా జరగలేదు. 2019 మార్చి 15న వివేకానందరెడ్డి హత్య జరిగింది. చనిపోయిన వెంటనే గుండెపోటు అన్నారు..సాక్షిలో కూడా వార్తలు వేసుకున్నారు. మళ్లీ తర్వాత రక్తపు వాంతులు చేసుకుని చనిపోయాడని అంటున్నారు. తలపగిలి అనుమానం వచ్చిందని అన్న తర్వాత హత్య అని చెప్పారు. గొడ్డలితో వివేకా తలను బద్ధలు కొట్టారు. గొడ్డలి పోటు అని బయటకు వచ్చాక నారాసుర రక్త చరిత్ర అని నా మీద నింద వేశారు. మా తండ్రి హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారు, మా బాబాయ్‌ని హత్య చేశారు అని చెప్పుకుని ఓట్లేయించుకున్నాడు. ఆయన మాటలు విని మీరంతా ఒక్క ఛాన్స్ అడిగారని ఓట్లు వేశారు. హైకోర్టుకు వెళ్లి హత్య వివరాలు బయటకు చెప్పకూడదని స్టే తెచ్చుకున్నారు. సీబీఐ విచారణ కావాలని కోర్టుకు వెళ్లాడు..ఎన్నికల తర్వాత సీబీఐ విచారణ అవసరం లేదని చెప్పాడు. ఊసరవెల్లి మాదిరిగా వివేకాహత్య విషయంలో ప్రవర్తించాడు. మళ్లీ బెంగళ్లూరులో ఆస్తుల వివాదాలతో హత్య జరిగిందన్నారు. కాదు.. రెండో పెళ్లి వివాదం, అల్లుడు హత్య చేయించాడని చెప్పాడు. కూతురు సునీతారెడ్డి చంపిందని మళ్లీ మాట మార్చుతున్నారు. సునీల్ యదవ్ తల్లితో వివేహేతర సంబంధం వల్ల చంపారని ఇప్పుడు పుకార్లు పుట్టిస్తున్నారు..అందుకే చెప్తున్నా వివేకా హత్య కేసు ఒక కేస్ స్టడీ. వివేకానందరెడ్డి హత్యలో ఎంపీ అవినాష్ రెడ్డి పాత్ర ఉందని అరెస్టు చేయడానికి సీబీఐ వెళ్తే అన్ని రకాల ప్రయత్నాలు చేసి అరెస్టు కాకుండా అడ్డుకున్నారు. ఇప్పుడు ఏకంగా సీబీఐ ఎస్పీ రామ్ సింగ్ పై కేసు పెట్టారు. వివేకా పీఏ కృష్ణారెడ్డిని ప్రభావితం చేసి హత్యలో సునీతారెడ్డి ప్రమేయం ఉందని విచారణ చేయాలని చెప్తున్నారు. హత్యలు చేసిన వారికి పక్కనబెట్టుకుని కాపాడే ప్రయత్నం చేస్తూ ఇతరులపై నేరం నెట్టాలని చూస్తున్నారు.

సైకోను మించినోడు జగన్. రాష్ట్రంలో అన్యాయం జరిగిందని చెప్పే ధైర్యం ఎవరికీ లేదు. ఒకవేళ చెప్తే పోలీసులు వచ్చి కేసులు పెట్టి జైల్లో పెడతారు. నా జీవితంలో ఎప్పుడూ చూడని విధంగా కుప్పంలో టీడీపీ కార్యకర్తలపై కేసులు పెట్టి జైల్లో పెట్టారు. పోలీసులు కూడా మనసు చంపుకుని పని చేస్తున్నారు. వారి మెడమీద కత్తపెట్టి కేసులు పెట్టకపోతే వారిపైనే కేసులు పెడతామని బెదిరిస్తున్నారు. ఒక వివేకా కేసు ఎన్ని మలుపులు తిరిగిందో ఆలోచించాలి. మీ తాతలు, ముత్తాతలు వంశపార్యపరంగా ఆస్తులు ఇచ్చారు..వాటిపై ఇప్పుడు ఎవరి ఫోటో ఉంది..వారసత్వంగా వచ్చిన ఆస్తుల మీద జగన్ ఫోటో వేసుకున్నాడు. సర్వేలు చేసి మిమ్మల్ని అడక్కుండా హద్దురాళ్లకు కూడా జగన్ తన ఫోటోలో వేసుకున్నాడు. కొత్త చట్టం తెచ్చి ఆయన అనుకున్న విధంగా భూముల రికార్డులు మారుస్తాడు..జగన్ దయాదాక్షిన్యాల మీద మీరు ఆధారపడాలి. ఇక్కడ మండల పార్టీ కన్వీనర్ ఉన్నాడు..అతనొక గ్రేట్ విలన్..సినిమాలో కూడా ఉండరు. అడవివీడగూరుకు చెందిన ఓ రిటైర్డ్ ఉద్యోగికి ప్రభుత్వం స్థలం ఇచ్చింది. దాన్ని ఆక్రమించుకోవడానికి జేసీబీలతో కాంపౌడర్ కొట్టేశారు. మల్లనూరు చెరువును పూడ్చుతుంటే ఎమ్మార్పీఎస్ నేత ప్రకాశ్ అడ్డుకున్నారని దాడి చేశారు. పచ్చార్లపల్లిలో సెల్వం అనే వ్యక్తి ఎన్నోఏళ్లా సాగు చేసుకుంటుంటే వారి భూములు లాక్కుని ప్లాట్లు వేసుకుని అమ్ముకున్నాడు. పొన్నంగోలు గ్రామానికి చెందిన అమ్ము అనే మహిళా రైతు సాగు చేసుకుంటున్న భూమిని కూడా తప్పుడు పత్రాలు సృష్టించి లాక్కున్నారు. అడంగల్లో మీ పేరు ఉండదు..కోర్టకు వెళ్లాల్సి ఉంటుంది. ఇలాంటి దుర్మార్గులు రాజకీయాల్లో ఉండటానికి వీళ్లేదు.

వచ్చే ఎన్నికల్లో మీరు ఏమాత్రం హేమారినా మీ మరణ శాసనం మీరు రాసుకున్నట్లే. ఆడబిడ్డలకు మహాశక్తి పథకం తీసుకొచ్చాను. ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.15 వందలు అందిస్తాం. ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ద్వారా రూ.15 వేలు అందిస్తాం. దీపం పథకం ద్వారా యేడాదికి 3 సిలిండర్లు ఉచితంగా అందిస్తాం. ఆడబిడ్డ ఎక్కడికి పోవాలన్నా ఛార్జీలు లేకుండా ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. డ్వాక్రా సంఘాల ద్వారా మీరు ఆర్థికంగా ముందుకు వెళ్లేలా చేస్తా. ఆడబిడ్డలకు ఉద్యోగాలు, కాలేజీల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చా.. ఐటీల్లో అమ్మాయిలు కూడా బాగా రానిస్తున్నారు. భర్త కంటే భార్య ఎక్కువ జీతాలు తీసుకుంటోంది. అన్నదాత ద్వారా రూ.20 వేలు యేడాదికి రైతుకు ఇస్తాం. కుప్పంను హార్టికల్చర్ హబ్ గా చేస్తా..కుప్పంలో ప్రతి ఎకరాలో వాణిజ్య పంటలు పండించి ఎగుమతిచేసే విధంగా చేస్తాం. విమాశ్రయాన్ని నిర్మించి కుప్పంను ప్రపంచంతో అనుసంధానం చేస్తాం. గతంలో నేను ఆవులు ఇవి ప్రస్తానంటే నవ్వారు..కానీ ఇప్పుడు ఆవులే జీవనాధారం అయ్యాయి. కుప్పంలో పది లక్షల లీటర్లు పాల ఉత్పత్తే లక్ష్యంగా పాడి రైతులను ప్రోత్సహిస్తాం.



గొర్రెలు పెంచుకోవాలంటే ఇంటి దగ్గరే పెంచే విధంగా చేస్తా. ఇక్కడ మెడికల్, ఇంజినీరింగ్, ఐటీఐ కాలేజీలు టీడీపీ పెట్టినవే. ఎడ్యుకేషన్ హబ్ గా మార్చి వేరే ప్రాంతాలు వారు కూడా కుప్పం వచ్చి చదువుకునేలా చేస్తా. ఇక్కడికే పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగాలు ఇస్తా. బీసీలకు ప్రత్యేక కార్యక్రమాలు తీసుకొస్తాం. బీసీలు టీడీపీకి వెన్నెముకు. మిమ్మల్ని ఆదుకునే బాధ్యత నాది. ప్రతి ఇంటికి మంచినీటిన శాశ్వతంగా అందించే బాధ్యత నాది. హంద్రీనీవా వి.కోట దాకా పూర్తి చేసి నీళ్లిచ్చాను..వైసీపీ వచ్చాక దాన్ని పట్టించుకోలేదు. టీడీపీ వచ్చాక పూర్తి చేసి నీటిని అందించే బాధ్యత తీసుకుంటాను. ప్రతి ఎకరాను సస్యశామం చేసే బాధ్యత తీసుకుంటాం. రూ.10 ఇచ్చి రూ.100 లాగే ప్రభుత్వం కావాలా... మీ ఆదాయం పెంచే ప్రభుత్వం కావాలో ఆలోచించుకోవాలి. దేశంలోనే కుప్పంను నెంబర్ వన్ గా ఉండటానకి కృషి చేస్తా. మల్లనూరులో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మిస్తాం. మల్లనూరు, రాళపల్లి గూడురును మండలాలుగా చేస్తాం. మల్లనూరులో పోలీస్ స్టేషన్ కూడా నిర్మిస్తాం. మల్లనూరుకు పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగాలు అందిస్తాం. సెల్ సిగ్నల్స్ రాక ఇబ్బంది పడుతున్నారు...ఆ సమస్య కూడా పరిష్కరిస్తాం. వర్క్ సెంటర్లు కూడా ఏర్పాటు చేస్తాం. నవశకం.. తెలుగుజాతిది కావాలి. ప్రపంచంలో బలమైన వాళ్లుగా తెలుగు వాళ్లు ఉండాలి. మల్లనూరులో ఎకో టూరిజం కూడా అభివృద్ధి చేస్తాం. వినాయకుడి గుడి వద్ద దౌర్జన్యం చేసి వ్యాపారలను అక్కడ లేకుండా పంపారు. ఇంటి స్థలాలకు కూడా డబ్బులు వసూలు చేస్తున్నారు. మళ్లీ కుప్పంను నెంబర్ వన్ చేయాలంటే లక్ష మెజారిటీ రావాలి.

భూ కబ్జా చేసేవాళ్ల ఆదాయం తప్ప వైసీపీ నేతలు కూడా నష్టపోయారు. అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, గురుకుల ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు కూడా రోడ్డు మీదకు వచ్చారు. భవిష్యత్తు గురించి ఆలోచించే ప్రతి ఒక్కరూ సైకిల్ ఎక్కి ఫ్యాన్ ను చిత్తు చేయాలి. ఫ్యాన్ కు ఉక్కపోత మొదలైంది. రాజకీయాన్ని నేను వ్యాపారంగా భావించలేదు..సేవగా భావించా. నేను ఏ తప్పు చేయను. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల కంటే కుప్పంలో అధిక మెజారిటీ రావాలి. నా వారసత్వం కుప్పం ప్రజలే. నేను చేసిన పనుల వల్ల మీ జీవితాల్లో వెలుగు వచ్చిందని చెప్పుకుంటే నాకు అదే చాలు. వేరే పార్టీల వారు వస్తే సహకరించబోమని చెప్పండి. తిమ్మాపురంలో లైట్లువేసుకుని మరీ గ్రానైట్ కొడుతున్నారు. కరుడుగట్టిన నేరస్తుడు సీఎం అయితే పాలన ఇలాగే ఉంటుంది. తల్లి, చెల్లి, బాబాయ్ ని లెక్క చేయనోడికి మీరొక లెక్కా.? మతి స్థిమితం ఉన్నోడు తప్పుడు పనులు చేయడు. పిచ్చోడు చేతిలో రాయి ఉంటే ఎవరో ఒకరిపైన వేస్తాడు. నూతన సంవత్సరంలో సైకో పాలన పోయి..సైకిల్ పాలన వస్తుంది." అని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

## కుప్పంలో చంద్రన్నకు

# నీరాజనం



















